# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 11 | అక్టోబర్, 2022 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6-8 | బహిరంగ వేదిక |
| 9-10 | ఆలంబన క్షేత్రం |
| 11-12 | తెలంగాణ |
| 13-15 | ఆంధ్ర ప్రదేశ్ |
| 16 | ఛత్తీస్ గఢ్ |
| 17 | ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 18 | కలం స్నేహితులు |
| 18 | వ్యవస్థాపక సీమ |
| 19 | వివాహ వేదిక |
| 20 | ప్రతిభాస్థలి |
| 21 | సౌందర్యమస్తు |
| 21-22 | ఆరోగ్యమస్తు |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక విశేషాలు |


## కొన్ని సూచనలు మన సమాజానికి

మనం శిష్టకరణాలమి ఈ దేశానికి ఎంతో చేశాం అని చెప్పుకోవడం కాదు......

ఇప్పుడు మన బతకాలంటే మన ఇజం సమాజంలో తారా స్థాయికి చేరాలంటే ఏం చేయాలో ఆలోచించండి.

జవాబు:

1. ఒక శిష్టకరణం ఇంకొక శిష్టకారణాన్ని గౌరవించాలి మొదట. నేనే గొప్ప అన్న అహంభావానికి పోకూడదు... ఇంకో మనవాడికి కి ద్రోహము చేయకూడదు.

2. ఒక పట్నాయక్ బాగా డబ్బు ఉన్నవారు, పలుకబడి ఉన్నారు అయితే పేద కరణాన్ని తెలియని వాడైన సరే ఎలాగైనా పైకి తీసుకుని రావాలి. అది మనలో చూడడం అతితక్కువ...

3. ఒక శిష్టకరణం గవర్నమెంట్ ఉద్యోగి అయితే ఇంకో మన వారి దగ్గర లంచం తీసుకోకుండా ఏదో ఉద్యోగంలో ఉండేలా చేయాలి... వీలైతే మనం అంతా ఒకటే అని చెప్పి పేద మనోడిని పేదరికం పోయేలా చూడాలి. తరువాత అతను కూడా స్థిరపడిన తరువాత అతను కూడా ఇలాగే చేయాలి...

అర్థం అయ్యేల అతనికి స్ఫూర్తినివ్వాలి...

4. ఇలా ప్రతి ఒక్కరు ఆర్థికంగా స్థిరపడిన శిష్టకరణాలు తమ తోటి జాతిని ఎదగనిస్తే... అప్పుడు మన జాతిగౌరవం వెలుగుతుంది... నిలబడుతుంది...

5. ఎక్కడ గాని, ఏ పదవిలో ఉన్నా గాని, ఏ ఉద్యోగంలో ఉన్నాగాని ఒక శిష్టకరణం... ఇంకో శిష్టకరణం ఎదురుగా కనబడితే అతని యందు అహంకారము, గర్వము, పేదవాడు అన్న చులకన భావం... లేకుండా మనవాడు అన్న భావనతో... అతను తెలియని వాడు అయినప్పటికీ ఆప్యాయంగా పలకరించటం, సహాయపడటం (అనగా ముస్లింలు మాదిరిగా... క్షమించండి) జరిగితే, మన జాతికి తిరుగుండదు.

6. నిజం ఏమిటంటే పై విధంగా మనలో జరగదు. ఎవరి పాండిత్యము వారు అహో ఓహో నేనంతటి వాడిని... నేను తలచుకుంటే ఏదైనా చేయగలను అని గొప్పలు చెప్పుకోవటమే... అది మన వాళ్ళ మీదే...

అదే రెడ్డి, ముస్లిం లను చూడండి. వాళ్ళతో పాటు తమ జాతి వారిని ఎదిగేలా చేస్తారు. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్స్ లలో రెడ్డి గార్లని గమనించండి చాలు... వాళ్ళ జాతి అంటే వాళ్ళకు ఎంత ముక్యమో... ఇంకో జాతిని ఎదగనీయరు...

*- హరిబాబు బలివాడ*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## టీచర్స్ డే పురస్కారాలు



1) మన శిష్టకరణ ఉపాధ్యాయులు, ఈదుపురం, జిల్లాపరిషత్ హైస్కూలు గ్రేడ్ 2 హెడ్మాష్టర్, శ్రీ సదాశివుని రాధాకృష్ణన్ గారికి ఉత్తమ ఉపాధ్యాయునిగా మరియు నిమ్మాడ జిల్లాపరిషత్ హైస్కూలు ఫిజికల్ డైరెక్టర్, వ్యాయామ ఉపాధ్యాయులు, శ్రీమతి కళ్ళేపల్లి అనితశ్రీ గారికి ఉత్తమ ఉపాధ్యాయనిగా టీచర్స్ డే 5-9-2022 నాడు పురస్కారం అందిస్తున్నందుకు అభినందనలు తెలియజేద్దాం.




2) రాజాం రచయితల వేదిక సభ్యులు, జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదమ తిరుమలరావుకు ఆచార్యదేవోభవ ప్రశంసాపత్రం లభించింది. రచనా సమాఖ్య బొబ్బిలి వారు గురుపూజోత్సవం సందర్భంగా ఈ ఏడాది తిరుమలరావును ఎంపిక చేసారు.



3) శ్రీకాకుళంపట్టణంలోని పి యన్ కాలనీలో గల సాయివిహార్ అపార్టుమెంట్ సముదాయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఫ్లాట్ నెంబరు 309 ఓనర్స్, నందిగాం బాలయోగి గురుకులంలో లెక్చరర్ గా పనిచేస్తున్న మన శిష్టకరణ విద్యావేత్త శ్రీ సదాశివుని వేంకటసత్యారావు గారిని, వారి సతీమణి, కొండములగాం మోడల్ స్కూలు లో ఉపాధ్యాయిని గా పనిచేస్తున్న శ్రీమతి సదాశివుని (దుర్గుమహంతి) భవానీ దంపతులకు టీచర్స్ డే సందర్భంగా అపార్టుమెంటు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



4) విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, మెట్టపల్లి, జిల్లాపరిషత్ హైస్కూలుకు చెందిన శిష్టకరణ ఉపాధ్యాయిని శ్రీమతి సి హెచ్ హిమబిందు గారిని ఉత్తమ ఉపాధ్యాయిని గా టీచర్స్ డే 5-9-2022 నాడు పురస్కారంతో సత్కరించినందుకు అభినందనలు తెలియజేద్దాం. ఈమె చీపురుపల్లి శిష్టకరణసేవాసంఘం ముఖ్య సలహాదారులు, రిటైర్డు టీచర్ శ్రీ సి హెచ్ కేశవరావు మాస్టరు గారి కుమార్తె.



5) అనకాపల్లి జిల్లా, తుమ్మపాల, యం పి పి హైస్కూలు హెడ్ మాస్టర్, మన శిష్టకరణ ఉపాధ్యాయులు శ్రీ సుదర్శన్ పట్నాయక్ గారు ఉత్తమ ఉపాధ్యాయునిగా టీచర్స్ డే నాడు పురస్కారం అందుకున్నారు.



6) బొబ్బిలి విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో భారతదేశం మాజీ రాష్ట్రపతి కీ.శే. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం విశ్రాంత ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు జరుపుకోవడం జరిగింది. మండల విశ్రాంత ఉపాధ్యాయులు వంతరాం శ్రీ రామ మూర్తి లను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సభ్యులందరూ ఘనంగా సన్మానించారు.




7) లయన్స్ క్లబ్, పార్వతీపురం వారు నర్సిపురం హై స్కూల్ కు చెందిన శ్రీ బి.వి. పట్నాయక్ ను ఘనంగా లయన్స్ క్లబ్ కల్యాణమండపం లో డి.ఏ.ఓ చేతుల మీదుగా సన్మానించారు.

8) లయన్స్ క్లబ్, పార్వతీపురం వారిచే శ్రీమతి బసంతి కుమారి పట్నాయక్ కు బెస్ట్ టీచర్ అవార్డు ప్రధానం.

9) ప్రజాశక్తి వారి ఉత్తమ్ ఉపాధ్యాయులుగా శ్రీ డి.వి.ఎం. పట్నాయక్, న్యూ సెంట్రల్ స్కూల్, ఎన్ జి ఓ హోమ్ లో డి.ఏ.ఓ చేతుల మీదుగా అందుకున్నారు.




## సాహిత్య సంబరాలలో శిష్టకరణాలు



విశాఖపట్నం సింహాచలంలో ప్రియమైనరచయితలు మరియు సాహోమాసపత్రిక ఆధ్వర్యంలో సాహిత్యసంబరాలు 9-9-2022 నుండి 11-9-2022 వరకు అత్యంత వేడుకగా విజయవంతంగా జరిగాయి. ఈ సంబరాలలో మన శిష్టకరణాల సాహితీకారులు కీలక పాత్ర పోషించడం, తమ సహాయ సహకారాలందించడం దానికి తగినట్టు గుర్తింపు పొందడం మనమెంతో గర్వపడవలసిన విషయం.



శ్రీ పి వి రమణ సాహితీ సభలోని వివిధ ఏర్పాట్లులో ముఖ్యభూమిక తీసుకుని నిర్వహించారు. సహృదయ సాహితి సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ అయిన శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ వేదికమీద కవి సమ్మేళనాలు, కథాకార్యశాల నిర్వహణ, అతిథులను ఆహ్వానించడం, కొత్తపుస్తకాల ఆవిష్కరణలు ఎంతో ఓపికగా అత్యంత ఘనంగా నిర్వహించి అందరి మన్ననలు పొందారు. శ్రీమతి కరకవలస జానకిలక్ష్మిదేవిగారు వేదికవద్ద సభ్యుల రిజిష్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించారు. అలాగే హైదరాబాదు నుంచి మన శ్రీ మోటూరి నారాయణరావుగారి ఆధ్వర్యంలో తెలుగు-వెలుగు సంస్థ సభ్యులు పదిహేనుమంది వరకు హాజరయి ఈ సాహిత్యసంబరాలు జయప్రదమవడానికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమానికి మన కవులు శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ కరకవలస గౌరీప్రసాద్, శ్రీ భోగెల ఉమామహేశ్వరరావు, శ్రీ రఘుపాత్రుని గణేశ్వరబాబ్జి, తదితరులు హాజరయారు.

మొదటిరోజు జరిగిన కవిసమ్మేళనంలో శ్రీ గౌరీప్రసాద్ గారి "సాహిత్యసంబరాలు" కవిత ప్రశంసలందుకుంది, రెండోరోజు జరిగిన కథారచనలో వీరు రాసిన "మార్పుమంచిదే" కథకు ఐదు ఉత్తమకథలలో ఒకటిగా ఎంపికై ప్రశంసలందుకుంది. చివరిరోజుకొత్తపుస్తకాల ఆవిష్కరణలో శ్రీ భోగెల ఉమాకవి పుస్తకం "చిన్నయసూరి" ఆవిష్కరించడం జరిగినది. వీరికి అభినందనలు తెలియజేద్దాం.




"ప్రియకవిత" అనే కవిత సంకలనంలో 109 మంది కవులలో మనవారు శ్రీ కరకవలస గౌరిప్రసాద్ కవిత "సృష్టికిమూలం ఆడదే", శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారికవిత "మంచిని పెంచుదాం" శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారికవిత "అమృతోత్సవ భారతి" శ్రీ భోగెల ఉమామహేశ్వరరావుగారి కవిత "ఉమా అక్షరం" శ్రీ మోటూరి నారాయణరావు కవిత ""చరిత్రపుటల్లో-చీకటి అక్షరాలు" తదితరులవి చోటు చేసుకున్నాయి. వీరికి అభినందనలు.

ఈ సంబరాలు జయప్రదంగా జరగడంలో సహకరించిన మన శిష్టకరణ సాహితీకారులందరికి హృదయపూర్వక అభినందనలు. మనవారు ఈ సంబరాలలో పాలు పంచు కోవడం ముదావహం. రాబోయే సంవత్సరాలలో ఇంకా ఎక్కువ మంది పాల్గొంటారని ఆశిద్దాం.

# కీర్తి కిరీటాలు

## శ్రీ గౌరీశంకరరావు డి.ఇ.ఓ గా పదోన్నతి

విజయనగరం వాస్తవ్యులు, మన శిష్టకరణ విద్యావేత్త, డైట్ లెక్చరర్, శ్రీ అడ్డావుశిల గౌరీశంకరరావు గారికి భీమునిపట్నం డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిగా (Deputy Educational Officer FAC, Bhimunipatnam Division) గా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అభినందనలు తెలియజేద్దాం.

## చి. వెంకటజ్ఞానేశ్వర్ కు జేఈఈ లో రాంక్

పార్వతీపురం వాస్తవ్యులు శ్రీ కరకవలస మురళీధరరావు (యల్ ఐ సి) గారి అబ్బాయి చి. కరకవలస వెంకటజ్ఞానేశ్వర్ జేఈఈ 2022 ఫలితాలలో 1046 ర్యాంకు వచ్చినందుకు అభినందనలు.

## డాక్టర్ గణేష్ బాబు కు పీహెచ్‌డీలో బంగారు పతకం

54వ సంవత్సరంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ (పిహెచ్‌డి)లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను బాపట్ల నివాసి మరియు బాపట్లలోని డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రేగా గణేష్ బాబును శిష్టకరణం విద్యావేత్త అభినందించారు. 15 సెప్టెంబర్ 2022న కాన్వకేషన్ జరిగింది.

## రోప్ స్కిప్పింగ్ లో లీలాకృష్ణ ప్రతిభ

6-8-2022న డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, హైదరాబాద్, లో జరిగిన స్నాతకోత్సవంలో గౌరవ నీయ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ గారి చేతుల మీదుగా, M. Li. Sc. కోర్సు టాపర్ గా, బంగారు పతకాన్ని అందుకున్న శ్రీకాకుళం లోని అరసవిల్లికి చెందిన శ్రీమతి లక్ష్మీప్రసన్న భారతి (శ్రీ శివప్రసాద్, సాక్షి రిపోర్టర్, గారి శ్రీమతి) ను అభినందిద్దాం.




## పోస్టు మాస్టర్ శ్రీ నాగభూషణరావు గారికి మానవ వనరుల శాఖ అవార్డు

20-9-2022 నాడు విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో విజయనగరం జిల్లా మెంటాడ మండలం జయితి గ్రామం లో పోస్టాఫీసులో ఉద్యోగిగా తన వృత్తి ధర్మాన్ని చక్కగా నిర్వహించినందుకు జయితి గ్రామ పోస్టు మాస్టర్ గారు శ్రీ జయితి నాగభూషణరావు గారికి కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల సమాచార శాఖ నుండి జాతీయ స్థాయి అవార్డు ను ప్రదానం చేయడం జరిగినది. వారికి అభినందనలు



## శిష్టకరణముల కు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు 2022

శ్రీ డబ్బీరు శ్రీకాంత్, శ్రీమతి కీర్తి పట్నాయక్ మరియు శ్రీ పక్కి రాజశేఖర సత్యనారాయణ మూర్తి (పి. ర. ఎస్. ఎస్. ఎన్ మూర్తి) లకు ప్రకాశం జిల్లా మార్కాపురం కేంద్రంగా పనిచేస్తున్న ఆదరణ వెల్ఫేర్ సొసైటీ వారు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు 2022 ను ప్రదానం చేస్తున్న సందర్భంగా అభినందనలు.




## చి. నిఖిల్ కి ప్రతిభ పురస్కారం



ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ వారు 20-9-2022 నాడు విశాఖపట్నంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో వారి షేర్ హోల్డర్లు మరియు సిబ్బంది యొక్క పిల్లలకు ప్రతిభాపురస్కారాలందజేశారు. మన శిష్టకరణం షేర్ హోల్డర్ శ్రీమతి చిలుకలపల్లి రాజేశ్వరి గారి అబ్బాయి చి. చిలుకలపల్లి నిఖిల్ సాయి కి 2021-22 సంవత్సరానికిగాను పదవతరగతిలో చూపినప్రతిభకు ప్రశంసాపత్రం మరియు రూ 3000/- నగదుపురస్కారం అందజేశారు. వీరికి అభినందనలు

## జియో-స్పేషియల్ ఇన్ఫర్మేషన్ కాంగ్రెస్‌కు హాజరుకానున్న శ్రీ వెంకట రమణమూర్తి

అక్టోబర్ 10 నుండి 14, 2022 వరకు, ఇతర దేశాలకు బదులుగా హైటెక్స్, హైదరాబాద్‌లో 5 రోజుల పాటు జరిగే ప్రతిష్టాత్మక జియో-స్పేషియల్ ఇన్ఫర్మేషన్ కాంగ్రెస్‌లో పాల్గొనడానికి ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఇన్ఫర్మేషన్ కాంగ్రెస్ ద్వారా, SF A. P. SPACE అప్లికేషన్స్ సెంటర్ రిటైర్డ్ సైంటిస్ట్ శ్రీ డబ్బీరు వెంకట రమణ మూర్తి గారికి ఆహ్వానం అందింది.

డా. డి.వి.ఆర్. మూర్తి భారతదేశానికి చెందిన మరికొందరు శాస్త్రవేత్తలతో పాటు ఒక వెటరన్ సైంటిస్ట్‌గా అంతర్జాతీయ కాంగ్రెస్‌కు హాజరవుతారు. ప్రపంచం నలుమూలల నుండి 1500 మందికి పైగా శాస్త్రవేత్తలు మరియు అంతరిక్ష నిర్వాహకులు ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమానికి హాజరవుతున్నారు. 'లేఖ' నుండి అభినందనలు.



# కీర్తి కిరీటాలు

## గ్లోబల్ ఎడ్యుకేషనల్ ఫెయిర్ లో శ్రీ వెంకటరామయ్య

విజయవాడ కేంద్రంగా గల ఐవీ ఓవర్సీస్ (IVY OVERSEAS) సంస్థవారు 17-9-2022 నాడు గ్లోబల్ ఎడ్యుకేషనల్ ఫెయిర్ 2022 ను విజయవాడ లోని బందర్ రోడ్ లోని ఫార్చ్యూన్ మురళీపార్కులో నిర్వహించారు. ఈ ఫెయిర్ కి 25 ఇంటర్నేషనల్ యూనివర్శిటీలవారు హాజరయారు. ఐవీ ఓవర్సీస్ సంస్థ అధినేత శ్రీ బొంగరాల శ్రీనివాసరావు మరియు మార్కెటింగు మేనేజర్ శ్రీ చిలుకలపల్లి వెంకటరామయ్య ఆధ్వర్యంలో జయప్రదంగా నిర్వహించడం జరిగినది.

దీనిలో పాలుపంచుకున్న మన శిష్టకరణవిద్యావేత్త శ్రీ చిలుకలపల్లి వెంకటరామయ్య కు అభినందనలు.

## శ్రీ ఉమా మహేశ్వర రావు కి వేదగిరి స్మారక పురస్కారం



విజయనగరం వారి "అభినందన సేవా సంస్థ" 2021సం నుండి ప్రారంభించిన స్వర్గీయ శ్రీ వేదగిరి రాంబాబు స్మారక ఉత్తమ రచయిత పురస్కారాన్ని 2022 సం. కి గాను పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ప్రముఖ బాలసాహితీ వేత్త శ్రీ బెహరా ఉమామహేశ్వర రావు గారికి ఇచ్చేందుకు నిర్ణయించడం అయినది. ఈ అవార్డుకు గాను ₹ 5,116/- మరియు శాలువతో రచయితను 14-10-2022 నాడు విజయనగరం గురజాడ గృహంలోజరగనున్న సన్మాన సభ కార్యక్రమంలో ఇచ్చుటకు నిర్ణయించడం అయినది. ఆనాటి సభలో ప్రముఖులు పాల్గొన నున్నా రని అభినందన సేవా సంస్థ కార్యదర్శి శ్రీ వేమూరి నాగేశ్వరరావు గారు తెలియజేశారు శ్రీపి.వి.బి. శ్రీరామమూర్తి గారు తదితరు లు అభినందనలు తెలియ జేశారు.

## శ్రీ రమేష్ కుమార్ కి పర్యాటక శాఖ మంత్రి సత్కారం



విశాఖపట్నం లోని కళాభారతి ఆడిటోరియంలో జరిగిన ఒక కార్యక్రమంలో మన సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీ శ్రీ కొట్టక్కి రమేష్ కుమార్ పట్నాయక్ కి గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి శ్రీమతి రోజా చేతులమీదుగా సత్కార్యం జరిగింది. వీరికి అభినందనలు.

## శ్రీ శ్రీకాంత్ కు టూరిజం డే ఎక్సెలెన్స్ అవార్డు

విశాఖపట్నం వాస్తవ్యులు, మన శిష్టకరణ ప్రముఖ సేవాతత్పరులు, వ్యాసకర్త శ్రీ డబ్బీరు శ్రీకాంత్ గారికి వరల్డు టూరిజం దినోత్సవం సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డులను ఏ పి టూరిజం రీజనల్ డైరెక్టర్ గారు, ప్రముఖ వేదపాఠశాల ఫౌండర్ శ్రీ మాధవ శర్మ గారు చేతులమీదుగా పెద్దలసమక్షంలో



పూలదండ, దుశ్శాలువతో సన్మానం చేసి, మెమెంటో, ప్రశంసాపత్రం ప్రముఖ RAB గ్రూప్ అధ్యక్షులు, TV2RISM సంస్థ అధినేత, డైరెక్టర్ శ్రీ మనిభూషణ కుమార్ దసపల్లా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. వీరికి అభినందనలు.

## శ్రీమతి. కీర్తి పట్నాయక్, శ్రీ రమణ మూర్తి.లకు మహతీ వారి ప్రశంసాపత్రాలు





ఇరువురు శిష్టకరణాల కు (శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్, వైజాగ్; శ్రీ డబ్బీరు వి రమణ మూర్తి, హైదరాబాద్) మహతీ సాహితీ కవిసంగమం, కరీంనగర వారి ప్రశంస పత్రం లు వారి రచనల కు అందచేయబడ్డాయి.

## రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు గా శ్రీ జగన్మోహన రావు ఎన్నిక



శిష్టకరణం విద్యావేత్త, పరోపకారి, శ్రీకాకుళం జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, AP స్టేట్ వైస్-చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## చి. శ్రీవిద్య జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపిక



గాజువాక వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది శ్రీ చినగౌడబ తిరుమలరావు అమ్మాయి చి. చినగౌడబ శ్రీవిద్య జూనియర్ సివిల్ జడ్జి గా సెలెక్ట్ అయినందుకు అభినందనలు తెలియజేద్దాం.

అతి చిన్న వయస్సులో ఈ సివిల్ జడ్జిగ ఎన్నికయ్యారు. జ్యూడిషరీ సర్వీస్ పోటీ పరీక్షలలో వందలలో పోటీ పడగా 98% ఉత్తీర్ణత సాధించారు. కేవలం 18 పోస్ట్ లకు ఈ పోటీ జరిగింది. ఈమె ఎల్.ఎల్.ఎం మరియు వ .జి. డిప్లొమా సైబర్ క్రైమ్ చేశారు.

## చి. టీనా కు ప్రశంసా పత్రం



విశాఖపట్నంకు చెందిన శ్రీ ఆర్. నాగరాజ్ కుమార్తె, అంతర్జాతీయ గుర్తింపు పొందిన నర్తకి చి. రఘుపాత్రుని హర్షిత తీనా కు, గౌరవనీయ పర్యాటక శాఖ మంత్రి శ్రీమతి ఆర్.కె. రోజా తేదీ 25-9-2022 న ప్రశంసా పత్రాన్ని అందజేసారు.

## ఓబీఏలో ప్యాట్రన్ మెంబర్ గా డాక్టర్ భీమారావు



డాక్టర్ భీమారావు గారు భువనేశ్వర్ ఒడిషాలోని ఓబీఏ కార్యదర్శి నుంచి సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ గౌరవం ఆయనను ఒడిషాలోని ఒడిషా బిగ్యాన్ అకాడమీకి ప్యాట్రన్ మెంబర్ గా గుర్తిస్తుంది.

# సంపాదకీయం

## నవరాత్రి ఉత్సవాల్లో 'భిన్నత్వంలో ఏకత్వం'

నవరాత్రుల మధ్యలో అక్టోబర్ నెల ప్రారంభమవుతుంది. నవరాత్రి అంటే మనం స్త్రీ శక్తిని మన ఇల్లు, సంస్కృతి మరియు జీవితంలోని అన్ని అంశాలను



మెరుగుపరచడానికి రోజువారీ అభ్యాసాలలోకి తీసుకురావడం.

'ఆశ్వయుజ మాసం' దసరా, దుర్గాపూజ మరియు దీపావళి వంటి అన్ని హిందూ పండుగలను మన కుటుంబం, బంధువులు మరియు స్నేహితులకు దగ్గర చేస్తుంది. ఇది మన బంధాన్ని బలోపేతం చేస్తుందని మరియు మన సంఘంలో పొడిగించబడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

మా సంఘం ముందు, గత నెలలో కార్యకలాపాలు ఊపందుకున్నాయి. వివిధ గొడుగుల క్రింద వివిధ సమూహాలు సమాజ ఉద్ధరణ శక్తికి చురుగ్గా సహకరిస్తున్నాయి.

మనం నడిచే మార్గం ఒకే విధంగా ఉన్నంత కాలం మనం వివిధ గొడుగుల క్రింద ఉండవచ్చు, ఇది మన సమాజ శ్రేయస్సు యొక్క పెరుగుతున్న మార్పు. అయితే, మనం పొరపాటు చేస్తే, దాని గురించి మనం ఎప్పుడూ చేయవలసిన మూడు విషయాలు మాత్రమే ఉన్నాయి.1) దానిని అంగీకరించండి 2) దాని నుండి నేర్చుకోండి 3) దాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దు. గొప్ప ప్రయాణం ఎప్పుడూ సులభం కాదు. మనం దాని నుండి నేర్చుకుని, ఎదుగుతూ ఉంటే, దారి పొడవునా ఎటువంటి ప్రతికూలతలూ సమయం వృథా కాదు.

మన కమ్యూనిటీ సమూహాలు సాధారణంగా సమాజానికి మరియు ముఖ్యంగా మన సమాజానికి అందించే విజయం, సహకారం మరియు సేవలను మనమందరం ఆనందిద్దాం. మనమందరం "భిన్నత్వంలో ఏకత్వం" (మన సమాజ సంక్షేమం కోసం) ఆత్మ మరియు అక్షరంతో విశ్వసిస్తామని వాగ్దానం చేద్దాం.

- రవి కరకవలస, లేఖ బృందం

# ముఖాముఖీ

## ఉద్యోగం మరియు సంఘం రెండు సమాంతర పట్టాలపై

శిష్టకరణం ఖరగ్‌పూర్ అసోసియేషన్‌లో చేరడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడిన మరో శిష్టకరణం రత్నాన్ని ఆర్తి పరిచయం చేస్తున్నారు. అతను తన కెరీర్‌లో బోధన నుండి టెక్నికల్ (మెకానికల్) కు తన ట్రాక్‌ను మార్చుకొని తద్వారా రైల్వేలో తన హోదాలో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. KGP యొక్క శిష్టకరణం అసోసియేషన్‌లోని ఖాళీ సమయాన్ని సమాజ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం ద్వారా ప్రతికూల ప్రకంపనలను అవకాశాలుగా మార్చుకోగలిగిన కొట్టక్కి నెహ్రూ పట్నాయక్. మనం అతనితో మాట్లాడి అతని జీవిత విజయాలను పరిశీలిద్దాం.



**తండ్రి:** దివంగత శ్రీరామచంద్ర
**తల్లి:** దివంగత సుందరమ్మ
**భార్య:** దివంగత విజయ
**కూతురు:** శ్రీమతి సుజాత
**పెద్ద కొడుకు:** శ్రీనివాస్
**చిన్న కొడుకు:** దివంగత శేఖర్
**స్వస్థలం:** సాలూరు/కొట్టక్కి, విజయనగరం, AP

**దయచేసి మీ సంతోషకరమైన కుటుంబం గురించి మాకు చెప్పండి.**

నా జీవిత భాగస్వామి 2017 సంవత్సరంలో స్వర్గలోకానికి వెళ్లిపోయారు. అప్పటి నుండి నేను విశాఖపట్నంలో నా కుమార్తె సునీత తో కలిసి స్థిరపడ్డాను. నా పెద్ద కొడుకు శ్రీనివాస్ 2001 నుంచి సింగపూర్‌లో మెరైన్ ఇంజినీరింగ్‌లో ఎంటర్‌ప్రెన్యూర్. జనరల్ ఇన్సూరెన్స్‌లో ఉన్న నా చిన్న కొడుకు శేఖర్ ఈ ఏడాది మార్చిలో చనిపోయాడు. అతని కుటుంబం కోల్‌కోటలో స్థిరపడింది.

**మీరు ఖరగ్‌పూర్‌లో సమాజ సేవలో నిమగ్నమై ఉన్న రైల్వే వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు. దయచేసి దీనిపై కాస్త తెలియజేయండి.**

మాది ప్రాథమికంగా రైల్వే కుటుంబం. మా నాన్న, మా మామయ్యలు అందరూ రైల్వేలో వేర్వేరు స్థానాల్లో ఉండేవారు. చదువు పూర్తయ్యాక ఆర్‌ఐ, కేటీపీఎస్‌లో చేరాను. నేను ఖరగ్‌పూర్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా రైల్వేకు ఎంపికయ్యాను. కేటీపీఎస్‌లో రూ.250 నుంచి రైల్వేలో రూ.375కి గొప్పగా జీతం పెరిగి దానికి తోడు ఉచిత పాస్‌లు, వైద్యం కూడ. నేను రైల్వే స్కూల్‌లోని ఒంటరి పోస్టులో ఉపాధ్యాయునిగా చేరాను మరియు 12 సంవత్సరాలు ఎటువంటి పదోన్నతి లేకుండా అదే స్థానంలో ఉన్నాను.

మీరు మీ కెరీర్ ట్రాక్‌ను మార్చుకున్నారని ఇక్కడ మేము తెలుసుకున్నాము. అంతేనా?

అయినప్పటికీ, నేను సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నందున నేను ప్రశాంతతను కోల్పోలేదు లేదా నిరాశ చెందలేదు. అదేవిధంగా, నేను నా కెరీర్ గ్రాఫ్‌పై నుండి దృష్టి ఎప్పుడూ దృష్టి మరల్చ లేదు. నా బంధువు సూచన మేరకు అప్పటి గౌరవనీయులైన రైల్వే మంత్రి మధు దండావతే గారికి స్థానిక ఎంపీ ద్వారా నా స్తబ్దత గురించి ప్రస్తావించాను మరియు ఇదిగో! నేను క్లాస్-II గెజిటెడ్ పోస్ట్ అయిన AME (ప్రొబేషనర్)గా పోస్ట్ చేయబడ్డాను. నేను బరోడాలోని రైల్వే స్టాఫ్ కాలేజీలో ఒక సంవత్సరం శిక్షణ పొందాను. నేను రైల్వేలో 40 సంవత్సరాలు పనిచేసి సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్‌గా పదవీ విరమణ చేసాను.

నేను ఖరగ్‌పూర్ శిష్టకరణం అసోసియేషన్ యొక్క అన్ని సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాను మరియు AISKA యొక్క సమావేశాలలో పాల్గొనడానికి అనేక సార్లు శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం వెళ్ళాను.

ఈ కాలంలో, నేను కూడా మా కమ్యూనిటీ విద్యార్థులకు వారి పాఠశాలలో ఉచిత ట్యుటోరియల్స్ ఇచ్చాను.

**మీ విజయం కోసం మీరు ఎవరిని చెపుతారు?**

పరిమితులు ఉన్నప్పటికీ నాకు మద్దతుగా నిలిచిన నా తల్లిదండ్రులు నా ప్రధాన ప్రేరేపకులు. అన్ని కమ్యూనిటీ కార్యకలాపాలలో నా జీవిత భాగస్వామి నాకు మద్దతు ఇచ్చారు. దివంగత గణేష్ పట్నాయక్, ఖరగ్‌పూర్ రైల్వే మంత్రిని స్థానిక ఎంపీ గారైనా హన్స్‌దా ద్వారా సంప్రదించడానికి మార్గంగా నిలిచారు. నా కెరీర్‌ను రూపొందించడంలో దివంగత కెఎల్‌ఎన్‌పి పట్నాయక్ గారు మరియు దివంగత పి సి చౌదరి గారిని కూడా గుర్తుపెట్టుకుంటాను.

ఆర్తీ, నా గతంలోకి ప్రయాణించేలా చేసినందుకు ధన్యవాదాలు. లేఖ టీమ్ అద్భుతంగా పని చేస్తోంది. దానిని కొనసాగించండి.

82 ఏళ్ల నెహ్రూ పట్నాయక్ తన 100వ జన్మదినాన్ని స్పేస్-ఎక్స్‌లో గడపాలని ఆకాంక్షించారు, దాని కోసం అతను తనను తాను అన్ని విధాలుగా ఫిట్‌గా ఉంచుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. లేఖ అతని ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తోంది.

-Compiled by Mantri Narsimha Rao

- Source Arti Patnaik

# బహిరంగ వేదిక

## జాతీయ పోషకాహార వారోత్సవం (సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 7 వరకు) సందర్భంగా:

మంచి, పోషకమైన ఆహారం మానవుని ఆరోగ్యానికి ముఖ్యం.ఒత్తిడితో కూడిన ప్రస్తుత ప్రపంచంలో, అవిరామ జీవనశైలి, నిబద్ధత లేని నిద్ర మరియు ఆహారం యువకులలో గుండె జబ్బులకు కారణమవుతున్నాయి. కనుక మనం సరైన పోషకాహారంపై దృష్టి పెట్టడం చాలా అవసరం, ఇది మనకు తగిన ఆరోగ్యం ఇస్తుంది. భారతదేశంలోని పట్టణాలలో ఊబకాయం ఒక ప్రధాన సమస్య. మరియు మరోవైపు, జనాభాలో ఎక్కువ భాగాన్ని ప్రభావితం చేసే చాలా తీవ్రమైన సమస్య ఆకలి.

గ్లోబల్ హంగర్ హెల్త్ ఇండెక్స్ రిపోర్ట్ 2021 ప్రకారం, 116 దేశాలలో భారతదేశం 101వ స్థానంలో ఉంది. కాబట్టి దీని అర్థం, మన ప్రజలందరికీ పౌష్టికాహారం అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి మనం చాలా దూరం ప్రయాణించవలసి ఉంది.

మహిళలు, శిశువులు, పిల్లలు మరియు వృద్ధులు ముఖ్యంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.

ఈ సమయంలో, మనల్ని మనం ఫిట్‌గా మరియు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఈ క్రింది వాటిని మనం అలవాటు చేసుకోవాలి:

1) రోజూ 10 - 12 గ్లాసుల (ఆల్కహాల్ లేని)ద్రవాలు త్రాగాలి.

2) ఆహారంలో తాజా కూరగాయలు, పండ్లు మరియు లేత మాంసాన్ని తీసుకోవాలి, ఆహారంలో పీచు పదార్థాలు అధికంగా ఉండే పూర్తి గోధుమ (మైదా లేని), తృణధాన్యాల ఉత్పత్తులు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

3) మీరు పాల ఉత్పత్తులను ఆహారం లో తీసుకుంటే, తక్కువ కొవ్వు లేదా వెన్న తీసివేసిన ఉత్పత్తులను ఎంచుకోండి.

4) భోజనం చేసేటప్పుడు పరధ్యానంలో ఉండకండి. టీవీ చూడటం లేదా పుస్తకాన్ని చదవడం కాకుండా, మీ కడుపులోకి వెళ్తున్న ఆహారాన్ని ఆస్వాదించండి. మీ ఆహారాన్ని నెమ్మదిగా నమలండి మరియు బాగా నమలండి!

5) బయటి నుండి ఆహారం ఆన్లైనలో ఆర్డర్ చేయడం, ముఖ్యంగా పట్టణ గృహాలలో, ఒక ఫ్యాషన్‌గా మారింది. బయటి ఆహారాన్ని పరిమితం చేయండి మరియు ప్రధానంగా ఇంట్లో వండిన భోజనానికి ప్రాముఖ్యత ఇవ్వండి.

6) మీ బ్లడ్ షుగర్ ను నియంత్రణలో ఉంచండి. అధిక చక్కెర ఆహారం అనగా. మిఠాయిలు, ఐస్క్రీమ్‌లు, శీతల పానీయాలు మరియు ఇతర చక్కెర కలిపిన పానీయాలు నివారించండి.

7) మీ రాత్రి భోజనం మరియు మీరు రాత్రి నిద్రకు వెళ్ళే సమయం మధ్య తగినంత గ్యాప్ ఉండేలా ప్రయత్నించండి. కడుపు నిండా తిని, వెంటనే నిద్రపోకండి.

8) రోజు మధ్యలో జంక్ ఫుడ్‌కు బదులుగా, ఆరోగ్యకరమైన స్నాక్స్ ను తీసుకోండి.

9) మసాలా తో కూడిన వ్యామోహపు ఆహారాన్ని ఎంచుకోవద్దు. అదే విధంగా, ఆహారపు మోతాదు తగ్గించుకొనే ముందు మీ వైద్యుడిని సంప్రదించండి మరియు మీరు తగినంత పోషకాహారాన్ని కోల్పోకుండా చూసుకోండి.

10) మీ విటమిన్ డి మరియు విటమిన్ బి12 స్థాయిలను చెక్ చేసుకోండి.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. ఫిట్‌గా ఉండండి.

లోకా సమస్తా స్సుఖినో భవంతు.

మీ బంధువు

*-అనంత ప్రసాద్ డొంకాడ.*




## జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం

జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సెప్టెంబర్ 11 న జరుపబడుతుంది. 2013లో పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ ప్రకటన తో భారత దేశం అంతటా అరణ్యాలు, అడవులు మరియు వన్యప్రాణులను రక్షించడానికి తమ ప్రాణాలను అర్పించిన వారికి నివాళులు అర్పించేందుకు అధికారికంగా ఈ దినోత్సవం జరుపుకుంటారు

1730లో ఖేజర్లీ మారణకాండ జరిగిన సెప్టెంబర్ 11 తేదీని జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం గా ఎంచుకున్నారు. ఈ విషాద సంఘటన సమయంలో, రాజస్థాన్ రాజు మహారాజా అభయ్ సింగ్ ఆదేశాల మేరకు అక్కడి ప్రజలు ఖేజర్లీ చెట్లను నరికివేయడం ప్రారంభించారు. రాజస్థాన్‌లోని ఖేజర్లీ గ్రామంలో బిష్ణోయ్ వర్గానికి చెందిన ప్రజలు ఈ చెట్లను పవిత్రంగా భావించేవారు.

అక్కడి ప్రజల కథనాల ప్రకారం, రాజు గారి ఆదేశంతో, కనికరం లేకుండా చెట్ల నరికివేతకు నిరసనగా, అమృతా దేవి అనే మహిళ పవిత్రమైన ఖేజర్లీ చెట్టు స్థానంలో తన తలను నరకమని ముందుకు వచ్చింది. ఆమెతో సహా 350 మంది నిరసనగా వెళ్ళి చెట్ల స్థానంలో తమ ప్రాణాలను అర్పించడానికి సిద్ధపడ్డారు.

రాజ భటులు ఆమెను శిరచ్ఛేదం చేసి, అమృత దేవి పిల్లలతో సహా 350 మందిని దారుణంగా చంపారు. ఈ సంఘటన రాజు వద్దకు చేరిన తర్వాత అతను తక్షణమే తన మనుషులను వెనక్కి రమ్మని కోరాడు మరియు బిష్ణోయ్ వర్గానికి చెందిన ప్రజలకు క్షమాపణ చెప్పాడు.

తన క్షమాపణలో భాగంగా అతను బిష్ణోయ్ గ్రామాల చుట్టూ ఉన్న ప్రాంతాల్లో చెట్లను మరియు జంతువులను చంపడాన్ని నిషేధిస్తూ రాగి ఫలకంపై శాసనం తయారు చేశాడు.

అడవులను రక్షించుకుందాం. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం




## ఉపాధ్యాయుల దినోత్సవం

ఉ త్సా హంగ, జరుపు కొనే ఊపాధ్యా యుల, దినోత్సవము, జగతి కి వెలుగు నిచ్చే జ్ఞాన ద్వీపం. వేదాలు,ఉపనిషత్తులు,బోధించే, గురువులు, వృషులు, పుట్టిన, మన భారతావని లో..

అపర బ్రహ్మలు,,.ఉపాధ్యాయుల బోధనలు. జన్మ నిచ్చిన తల్లి దండ్రుల, తరువాత, జీవిత మార్గ దర్శి గురువు. గురుకులాలు లో చదువుకొని,గురువుల,శుశ్రూష చేసి, ప్రపంచ జ్ఞానం సంపాదించే.వారు. పూర్వ కాలం లో..కుల , మత భేదాలు,అధిక,అధమ,విభేదాలు,లేక,సమానత్వాన్ని,పాటించ తాని కి,గురుకులం లో చదివించే వారు. వేద పాఠశాల లు.వైద్య విధానాలు,అన్నింటా క్షుణ్ణంగా అభ్యసించేవారు. గురు కులాల్లో ఇప్పుడు విద్యా విధానాలు మారాయి. భోద నలు మారాయి. దేశం వైజ్ఞాన పథం లో ముందంజ వేస్తూనే ఉంది.

కానీ!.గురువుల విలువలు,గౌరవాలు,దెబ్బ తీయ కుండా ఉండా లన్నదే.. ఈ ఉపాధ్యాయుల దినోత్సవ వైభవం జరుపు కోవడం. అనేది

"శ్రీ సర్వే పల్లి రాధా కృష్ణన్ గారి ముఖ్య ఉద్దేశ్యం. ఆయన ఉపాధ్యాయ వృత్తికి న్యాయం ఎలా చేకూర్చాలి.అన్న విషయం పై పుస్తకం వ్రాసారు.అతను ఆ మహా పురుషుని కావ్యాలు,రచనలు,చదివి,ఆచరిస్తే... ఆతని ఆత్మకి శాంతి చేకూర్చిన వారమ వుతాము.శ్రీ సర్వే పల్లి రాధా కృష్ణన్ గారు పుట్టిన రోజు నీ, ఉపాధ్యాయ దినోత్సవం గా ఎందుకు ప్రకటించు కొన్నారో తెలుసా?తెలిసిన ఉపాధ్యాయుల ఎవరైనా ఉంటే... తప్పక చెప్పగలరు.

చీకటి గది లో వెలిగించే ద్వీపం జ్ఞానం. జీవన గ మనాన్ని తెలిపేది జ్ఞానం. జ్ఞాన జ్యోతి వెలిగించే వారు గురువులు. అందుకే"గర్రూ బ్రాహ్మ... గురూర్ విష్ణు.. గురు దేవో.. మహేశ్వరా.. గురూ.. సాక్షాత్తు, పరబ్రహ్మ తాస్మైశ్రీ గురూవీన్నమహ:" అన్నారు. గురు పాదాలు సృజించితే... సర్వ లోకాలు తిరిగి జ్ఞానం సంపాదించి నంత పుణ్యఫలం కలుగు.తుంది.అని పురాణాలు ఘోషిస్తున్నాయి.




ఆచరించి స్ఖలితాలు పోంద గలరని ఈ దినోత్సవాన్ని జరుపకుంటున్నారు. జరుపు కమ్మని డాక్టర్ సర్వే పల్లి రాధా కృష్ణన్ గారి ఆకాంక్ష.

అందుకే విద్యార్థులూ... మీ కర్తవ్యాన్ని నిర్వహిస్తారని ఆశిస్తూ..

ద్దబ్బిరు రామ సత్యాదేవి ,కొలకత్తా

# బహిరంగ వేదిక

## "సమాజ సమస్యల పరిష్కార సేవ"

ఇటీవల రాజమండ్రిలో మన శిష్టకరణాల "పక్కి"కుటుంబానికి వచ్చిన విపత్తు. అలాగే విశాఖపట్నంలో మన శిష్టకరణాల యువకుల హత్యలు లాంటి దారుణాలు పునరావృతం కాకుండా మన శిష్టకరణాలపెద్దలు చర్యలు తీసుకోవలసిన అవసరమెంతైనా ఉంది.

మన శిష్టకరణ వ్యక్తులకు లేదా కుటుంబాలకు ఏదయినా కష్టం లేదా జఠిలమైన సమస్యలు కుటుంబంలోని వారి వల్ల గాని, లేదా వేరే సామాజికవర్గం వారివల్లగానీ వచ్చినపుడు వెంటనే ఎవరిని కలవాలో, ఎవరికి విన్నవించుకోవాలో... కులపెద్ద లెవరో, కనీసం మాట సాయం చేసేవారెవరో... తెలియని స్థితిలో మన శిష్టకరణాలుండడం శోచనీయం.

ఇలాంటి స్థితిలో, ఏ ఒక్క శిష్టకరణ వ్యక్తికిగానీ, కుటుంబానికి గానీ కష్టం, జఠిలమైన సమస్య వచ్చినపుడు వెంటనే సంప్రదించుటకై కులపెద్ద వ్యవస్థ ఉంటే బాగుంటుంది.

దీనికోసం మనందరి విజ్ఞప్తి మేరకు గౌరవ శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావుశిష్టకరణం (శిష్ట కరణంసంఘం జాతీయ అధ్యక్షులు) గారు మరియు గౌరవ శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు (అధ్యక్షులు, ఆం ప్ర రాష్ట్రశిష్ట కరణం సంఘం) గార్లు తమవద్దకు వచ్చి సహాయంకోరిన శిష్టకరణవ్యక్తుల, కుటుంబాల సమస్యలను పరిష్కరించుటకు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. చాలా సంతోషం... పైన తెలిపిన విపత్తులు మన ఏ శిష్టకరణాల వారికి రాకుండా, అట్టి సమస్యలను తీర్చడంలో సహాయపడి, రాజీ కుదర్చడం..లాంటివి చేస్తారు..వారి నిర్ణయాలకు మనమంతా కట్టుబడి ఉండాలి.

వీరు సమస్యలను తీర్చడంలో స్థానిక సంఘనాయకులు లేదా స్థానిక శిష్టకరణకుటుంబాల సాయం తీసుకొని పరిష్కరిస్తారు.

ఇది "సమాజ సమస్యల పరిష్కార సేవ".... ఇది శాశ్వతమైనది. మరలా వారు, ఇరువర్గాల అంగీకారం తో సంతృప్తి పడేవరకు బాధ్యత గల కులపెద్దగా పరిగణిస్తారు. ఇది స్వచ్ఛందం గా సమాజ సేవ మాత్రమే. వీరు ఆయా ప్రాంత సమాజ పెద్దలు తో కూడా చర్చించి వారి సహకారం తో సమస్యను పరిష్కరించుటకు తమ వంతు సహకారం అందిస్తారు.

అయితే ముందుగా తమ సమస్యపరిష్కారానికి... తమ కష్టం చెప్పడానికి వారి కుటుంబపెద్దలను, బంధువులను మరియు వారికి దగ్గరలో ఉన్న శిష్టకరణసంఘనాయకులను కలవాలి. అప్పటికీ పరిష్కారం కాకపోతే అప్పుడు వీరికి విన్నవించాలి... నిశ్చింతగా భరోసాగా మీ సమస్యపరిష్కారం అవుతుంది.

*- సదాశివునిలక్ష్మణరావు*

## శిష్టకరణ సంఘాలు – సేవా కార్యక్రమాలు – పాత సంఘాలకు విన్నపం

మాసంఘం ప్రారంభించి రెండుసంవత్సరాలయింది ఇప్పటికి 20 సేవాకార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించాం... . అని గర్వంగా చెప్పుకుంటున్నది ఒక సంఘం.... నాకు చాలా నచ్చింది.

అయితే నా బాధల్లా ఏంటంటే... . శిష్టకరణసంఘాలు ప్రారంభించి ఇరవై సంవత్సరాలయినవీ... . ఏభయిసంవత్సరాలయినవీ ఇటువంటి శిష్టకరణసేవా కార్యక్రమాలు ఎందుకుచేయడంలేదు? వారు చేయక్కరలేదని ఎవరైనా అన్నారా? సేవచేయాలంటే పాతసంఘం ముక్కలు ముక్కలయి కొత్తసంఘం అయితేనే చేస్తారా? లేకపోతే చేయరా? పాతసంఘాలన్నీకూడా కనీసం రెండునెలలకోసారన్నా ఒక చిన్న సేవా కార్యక్రమం... . మనవారిలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు... . పెన్నులు ఇవ్వవచ్చును... పేదమహిళలకు నూతనవస్త్రదానం లాంటివి చేయవచ్చును... సభకు భారీగా ఖర్చుపెట్టకుండా సాయంచేస్తే సరిపోతుంది... అలా సాయంచేసిన ఫోటో ఒక్కటి మాత్రం గ్రూపుల్లో ( మీసంఘం పేరుతో చిన్నబ్యానరు రాయించి ఫోటోలో పడినట్టుచూడండి... పెద్దబ్యానరు అక్కరలేదు... ఛీఫ్ గెస్టు... బొకేలు... దండలు అక్కరలేదు... ఇది సేవమాత్రమే ) పెట్టండి... లేకపోతే నాకు పంపండి... మానవులకున్నట్టు సంఘాలకు మృత్యువు లేదన్నది గుర్తుంచుకోండి... పదేళ్ళయిపోయింది మా సంఘం పనైపోయింది... కొత్తగా సంఘం మొదలై సేవచేసుకుంటాది అని అనుకోకండి... సంఘాలనేవి చిరంజీవులు... నిరంతరం సేవలు చేయవచ్చును... అలా చేసి మీరు నలుగురికి ఆదర్శంగా నిలవండి... కొత్తసంఘాలతో పోటీపడండి... మీకేమన్నా సహాయంకావాలంటే మన ఆలిండియా లేదా రాష్ట్రాలసంఘాల దృష్టికి తీసుకువెళ్ళండి... అంతేగాని శిష్టకరణాలకు సేవలాపకండి... మేమున్నామని భరోసా ఇవ్వండి...

సంఘమంటేనే... ఒక్కరికోసం అందరు.అందరికోసం ఒక్కరు అన్నది మరవకండి... నిద్రాణంగా ఉన్న మీసంఘాలని మేలుకొలపండి... అలా సేవాకార్యక్రమాలు చేస్తుంటే అడ్డుకొనేవారెవరైనా ఉంటే మాకు తెలియపరచండి... వారిని బతిమాలి మీ శిష్టకరణసంఘం సేవాకార్యక్రమాలు ఆగకుండా జరిగేట్టు చూస్తాము. మీరుచేస్తున్న సేవాకార్యక్రమాలకు ఛీఫ్ గెస్టుగా పిలవమని మన శిష్టకరణనాయకులెవరూ బలవంతంచేయరు... చిన్నచిన్న కార్యక్రమాలకు అలా పిలవాల్సిన అవసరమూలేదు.

శిష్టకరణజనసేవే మాధవసేవ

ఈ రోజునుంచి వాట్సాప్ గ్రూపులలో మీమీ సంఘాలసేవా కార్యక్రమాల వార్తలతో కళకళలాడాలని నా కోరిక... విజయోస్తు...

*- సదాశివుని లక్ష్మణరావు*

## మంచి ఉద్యోగం కావాలంటే ఉన్నఊరు వదలాలి!

రోలింగ్ స్టోన్ గేదర్స్ నో మాస్

అంటే స్థిరంగాలేకుండా ప్రదేశాలు తిరిగేవాడు ఏమీ సంపాదించుకోలేడు అని. కానీ ఉద్యోగం... ఉపాధి సంపాదనలో ఎంత ఎక్కువ తిరిగితే అంత ఎక్కువ సంపాదించుకుంటాడనేది నిజం... దానినే జాబ్ హాపింగు అంటారు...ముఖ్యంగా ప్రైవేటు ఉద్యోగాలలో వివిధ కంపెనీలు మారుతూఉంటే జీతం పెరుగుతూ ఉంటుంది... జాగ్రత్తగా చూసుకుంటూ మారుతుండాలి. ప్రభుత్వ ఉద్యోగులు కూడా కానిస్టేబుల్ ఐపియస్ ఆఫీసరు పరీక్షరాసి యస్ పి అయిన సందర్భాలూ ఉన్నాయి.

అయితే ఉన్నఊరుని... ఉన్న ఉద్యోగాన్నీ వదిలిపెట్టకుండా ప్రశాంతంగా బతికేద్దాం అని ఆలోచించేవారే ఎక్కువ... వీరిలో సంపాదన... ఆస్తుల పెరుగుదల అభివృద్ధి ఉండదు గమనించండి.

అందుకని కొత్తగా ఉద్యోగం ఉపాధి సంపాదించుకోవాలంటే పుట్టిన ఊరుని వదిలి దేశంలో ఏ ప్రాంతానికి... ప్రపంచంలో ఏ దేశానికన్నా వెళ్ళడానికి రెడీ అయిపోవాలి... అపుడే అంతులేని అభివృద్ధి సాధిస్తారు. మన భూగోళమే మన పుట్టిన ఊరు అని భావించుకోవాలి.

ఇంతకుముందు కుగ్రామంలోనే ఏదో ఒక ఉపాధి పొందుతూ వదలడానికి ఇష్టపడేవారుకాదు... పక్క టౌనుకెళ్ళాలన్నా జంకేవారు... ఖర్చులు ఎక్కువవుతాయి... దురలవాట్లు అబ్బుతాయని భయంతో... అప్పట్లో కూడా ఎంతోమంది ఉపాధి కోసం రంగూన్... ఆఫ్రికా లాంటి దేశాలకు వెళ్ళారు..అలా ప్రపంచంలో అన్నిదేశాలలోనూ మన పూర్వీకుల మూలాలుంటాయి.. మన లేబరు వ్యవసాయంలో స్కిల్ డు లేబరు... అన్నిదేశాల వ్యాపారస్తులూ దొంగతనంగా ఓడలలో మనవారిని తీసుకుపోయేవారు... చెరకుపంటలో జడలల్లడం... కష్టమైనపనులు సులువుగాచేయడం చేసేవారు... అస్సాం కాఫీతోటలలోకూడా తెలుగువారెందరో ఉన్నారు.

కాబట్టి మీరుకూడా ఉద్యోగం కోసం నాకు శ్రీకాకుళంలోకావాలి... వైజాగులోనే కావాలి అంటూ ఉండిపోకుండా అవకాశాలెతుక్కుంటూ హైదరాబాదు... బెంగళూరు... చెన్నై... ముంబై ..ఢిల్లి లాంటి నగరాలకు వెళ్ళాలి... ఆ ప్రదేశాలలో ఉన్న మీ బంధువులు... మిత్రులు సహాయం మొదట్లో తీసుకోండి..అక్కడే స్థిరపడండి..మంచి ధనవంతులవండి... మన శిష్టకరణాలకు సాయం చేయండి.

*- సదాశివుని లక్ష్మణరావు*

# బహిరంగ వేదిక

## నీటిని ఆదా చేయడం, పునర్వినియోగించడం మరియు పరిరక్షించడం

**మన గ్రహం భూమి రోజురోజుకు దెబ్బతింటోంది మరియు దాని వెనుక కారణం మనమే.**

అవును, మన వల్ల మన గ్రహం దెబ్బతింటోంది. మన సౌలభ్యం వెనుక మన తల్లి భూమికి జరిగిన నష్టాన్ని మనం కనుగొనలేకపోతున్నాము. ఈ నష్టం జరగడానికి అనేక పరిణామాలు ఉన్నాయి. పెరుగుతున్న సంవత్సరాలలో, మన సహజ వనరులను కాపాడుకోవడానికి మనం ప్రత్యామ్నాయాలను కనుగొన్నాము. కానీ ఏదో ఒకవిధంగా, మనం అలాంటి వాతావరణానికి మరియు పరిసరాలకు అలవాటు పడ్డాము, మనం ఇప్పటికే దానికి అనుగుణంగా ఉన్నాము కానీ ఈ కఠినమైన వాతావరణం కారణంగా కూడా బాధపడుతున్నాము. మనలో చాలా మందికి దీనిని ఎదుర్కోవటానికి మంచి మార్గాలు తెలుసు కానీ అది సరైన మార్గమా? మనం అలా అనుకుంటున్నాము కానీ అది కాదు మరియు మేము అనుసరించే తప్పుడు పద్ధతులను జాగ్రత్తగా చూసుకోవాలి.

**ఇప్పుడు నీటి పొదుపు విషయానికి వస్తే, చేయగలిగేవి చాలా ఉన్నాయి.** మనం ఆహారం లేకుండా జీవించగలం, కానీ నీరు లేకుండా జీవించలేము. చాలా కార్యకలాపాలు భారీ మొత్తంలో నీటి వినియోగాన్ని కలిగి ఉంటాయి. కనీసం మనం కొన్ని దశలను అనుసరించడం ద్వారా లేదా మన రోజువారీ కార్యకలాపాల్లో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా నీటి వృథాను తగ్గించవచ్చు.

**మొక్కలలో పోయడానికి నీరు ఉపయోగించబడుతుంది:** బియ్యం / కూరగాయలు / పండ్లు కడగడానికి ఉపయోగించే నీటిని మనం మొక్కలకు తిరిగి ఉపయోగించవచ్చు. ఇది నీటిని ఆదా చేయడంలో సహాయపడటమే కాకుండా, మొక్కలను పెంచడానికి బియ్యం నీరు కూడా మంచిది మరియు ఉల్లిపాయ/వెల్లుల్లి తొక్కలు-నానబెట్టిన నీరు ఫలదీకరణం యొక్క సహజ ప్రక్రియ.



**వంటగది పాత్రలు కడగడం:** మంచి శుభ్రత కోసం నానబెట్టిన, శుభ్రం చేయాల్సిన పాత్రలకు మంచినీరు కలపడం; చాలా నీటిని వినియోగిస్తుంది. భారీ నీటి నష్టాన్ని అరికట్టడానికి, మనం పాత్రలను చేతులు కడుక్కోవడం/ కూరగాయలు కడిగినవి/ ఏదైనా నిల్వలు/ మిగిలిపోయిన రసాలు/ మిగిలిపోయిన నీళ్లతో నానబెట్టవచ్చు.

**వర్షపు నీటి సేకరణ:** ఇది పైకప్పులు, పార్కులు, రోడ్లు, బహిరంగ మైదానాలు మొదలైన వాటి నుండి ప్రవహించే వర్షపు నీటిని సేకరించడం, నిల్వ చేయడం, పంపడం మరియు శుద్ధి చేయడం ద్వారా వర్షపు నీటిని సంరక్షించడానికి ఉపయోగించే ఒక సాధారణ సాంకేతికత. మన సొసైటీలో లేదా మన ఇళ్ల దగ్గర ఖాళీ స్థలాల్లో (మంజూరైన అనుమతులతో) తవ్వి చిన్న బావులు లేదా ట్యాంకులు తయారు చేసుకోవచ్చు. మనం దానిని శుద్ధి చేసి అవసరమైన సమయాల్లో ఉపయోగించాలి లేదా అవసరమైన వారికి అందించాలి. అది సాధ్యం కాకపోతే, వర్షపు నీటిని నిల్వ చేయడానికి మరియు శుద్ధి చేయడానికి సింటెక్స్ ట్యాంకులను కూడా ఉపయోగించవచ్చు.




ప్రభుత్వ నిర్మాణ ఉప-చట్టాల ప్రకారం, ఇది







తప్పనిసరి. అయినప్పటికీ, చాలా మంది బిల్డర్లు మరియు ఆస్తుల యజమానులు దీనిని ఇంకా సరిగ్గా అమలు చేయలేదు.

**రోజువారీ వాషింగ్ మెషీన్లను రన్ చేయడం:** రోజూ వాషింగ్ మెషీన్లను నడుపుతున్నప్పుడు, మనం శుభ్రం చేయబోయే బట్టలు ప్రకారం నీటి స్థాయిని సెట్ చేసేలా జాగ్రత్త తీసుకోవాలి. తక్కువ మొత్తంలో బట్టలు ఉతికితే పెద్ద మొత్తంలో నీరు వృథా అవుతుందని మనలో చాలామంది గమనించరు. వాస్తవానికి, మెషిన్ బట్టలు మరియు చేతితో ఉతికిన బట్టలు విడివిడిగా పోగు చేయబడి, ప్రత్యామ్నాయ రోజులలో లేదా అంతకంటే ఎక్కువ రోజులు ఉతకవచ్చు.

**నడుస్తున్న కుళాయిలు నిరోధించండి:** తడిసిన పాత్రలను కడుగుతున్నప్పుడు ట్యాప్‌ను నడపడం వల్ల మనం గ్రహించని ఎక్కువ నీరు ఖర్చవుతుంది. నీటిని ఆదా చేయడానికి, మేము ఒక కంటైనర్‌లో కొంత నీటిని నిల్వ చేయవచ్చు మరియు తరువాత అన్ని పాత్రలను ఒక్కొక్కటిగా కడగాలి. మనలో కూడా చాలా మంది బట్టలు ఉతుకుతున్నప్పుడు, పళ్ళు తోముకునేటప్పుడు, స్నానం చేస్తున్నప్పుడు కుళాయిని వదిలేస్తుంటారు, వీటిని స్పృహతో తగ్గించుకోవాలి.

**మన స్వంత తాగునీటిని తీసుకెళ్లండి** ఏదైనా హోటల్ లేదా విహారయాత్రను సందర్శించేటప్పుడు, అది అతిథులతో ఉన్నప్పటికీ ఫర్వాలేదు. ఇది డబ్బును ఆదా చేస్తుంది మరియు







నీటిని పొదుపు చేసే స్పృహతో కూడిన ప్రయత్నం కాకుండా వివిధ ప్రదేశాలలో నీటి మార్పు వలన సంభవించే అంటువ్యాధులను కూడా నివారిస్తుంది.

మన దైనందిన జీవితంలో మనకు స్పృహ లేని అనేక ఇతర కార్యకలాపాలు ఉన్నాయి, కానీ నీటిని వృథా చేసే ముందు మనం కొంచెం జాగ్రత్తగా ఉండాలి మరియు నీటిని పొదుపు చేయడం, మన భవిష్యత్ తరాలకు దానిని సంరక్షించడం మరియు తిరిగి ఉపయోగించడం కోసం మార్గం ఏర్పాటు చేయాలి.

దీన్ని సాధ్యం చేసేందుకు చేయి చేయి కలుపుదాం.

# ఆలంబన క్షేత్రం

## డా. కనకరాజు విరాళాలు మరియు అభ్యర్థన

1) షూటింగ్ లో జాతీయ ఛాంపియన్ అయిన సోండి గాంధీ వర్మ 2022 అక్టోబర్ 26 నుంచి 31 వరకు పోర్చుగల్ లో జరిగే అంతర్జాతీయ షూటింగ్ పోటీల్లో ఎంపికయ్యారు. పరిమిత ఆర్థిక వనరుల కారణంగా పోర్చుగల్ వెళ్ళడానికి అతను ఇబ్బంది పడటంతో, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సిబ్బంది మరియు ఇతరులు ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మన బంధువు శ్రీ అరికెతోట కనకరాజు గారు కూడా గాంధీకి సహాయం చేయడానికి రూ.5000 విరాళంగా ఇచ్చారు. ఆయనను ఆర్థికంగా ప్రోత్సహించమని ఆయన మిత్రులను, బంధువులను కోరారు. సహాయం చేయడానికి ఇష్టపడే ఎవరైనా ప్రొఫెసర్ అరికెతోట కనకరాజు, ప్రభాకర్ కాలనీ, శ్రీకాకుళంకు ఫోన్ పే ద్వారా మొత్తాన్ని పంపవచ్చు. సెల్ నెం. 9440857230.

2) నవరాత్రి మొదటి రోజున శ్రీ కనకరాజు దుర్గామాతకు ఒక చీరను సమర్పించి, కుంకుమ పూజలో పాల్గొన్న సుమారు 50 మందికి జాకెట్టు ముక్కలు, పసుపు కుంకుమలను పంపిణీ చేశారు.





## భరత్ వికాస్ ద్వారా అచ్యుతాపురంలో సేవా కార్యక్రమం

విశాఖపట్నంలోని ఒక కంపెనీలో పనిచేస్తున్న లేఖకు చెందిన శ్రీ భరత్ వికాస్ మరియు అతని సహచరులు శ్రీ పట్నాయక్ నిర్వహిస్తున్న అచ్యుతాపురంలోని ఇంటిగ్రేటెడ్ డిసేబుల్డ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో తన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రవీందర్ మరియు దాని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీ కోటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యకలాపాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు పాఠశాలకు పుస్తకాలు, బియ్యం బస్తాలు, కిరాణా సామాగ్రి మరియు కూరగాయలను విరాళంగా ఇచ్చారు.



## ఏ ఎస్ ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమాలు

1) ఏ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయగిరి సిద్ధయ్య శెట్టిగారి వర్ధంతి సందర్భంగా, అయన ఆత్మశాంతి కోసం 16-09-2022 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం అవిలాల పిల్లారేశ్వరస్వామి ఆలయము నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అవిలాల గ్రామంలో ఉన్న మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సుబ్బులు, అవిలాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

2) ఏ ఎస్ ఫౌండేషన్ తరపున మహాలయ అమావాస్య సందర్భంగా 20 మందికి భోజనం అందించిన అవిలాల శ్రీధర్.

3) ఏ ఎస్ ఫౌండేషన్ తరపున నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు వి. కోట నుండి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న కళాకారులకు భోజనం అందించిన అవిలాల శ్రీధర్.

4)_ఏ ఎస్ ఫౌండేషన్ తరపున నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవరోజు 200 మందికి అల్పాహారంగా పొంగల్ అందించిన అవిలాల శ్రీధర్.



## డా. సురేష్ గారి పర్యవేక్షణలో రక్తదాన శిబిరం

17-9-2022 నాడు విశాఖపట్నంలో తెరపంత్ యువక్ పరిషత్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో డా. కుప్పిలి సురేష్ గారి పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరం జయప్రదంగా జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సేవలందించిన మన శిష్టకరణ ప్రముఖులు, ది పి యమ్ పి అసోసియేషన్ కన్వీనర్ అయిన డా. కుప్పిలి సురేష్ బాబు గారికి అఖిలభారతీయ తెరపంత్ యువక్ పరిషత్ వారు ప్రశంసాపత్రాన్ని అందజేసి గౌరవించారు. వీరి సేవానిరతికి అభినందనలు తెలియజేద్దాం.



# ఆలంబన క్షేత్రం

## అక్టోబర్ 2న, 2:00 గంటల కు శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ 15 వ వితరణ

ప్రియమయిన గ్రూప్ బందువులందరికి ....తేదీ 02 -10 -2022 అనగా ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకి ధర్మపురి, విజయనగరం లో చిన్నారి పోలుమహంతి బింధ్యాక్షరి నివాసంలో (contact number 9100039222)...మన 15 వ సేవా కార్యక్రమం (నగదు అందివేత) కార్యక్రమం కు అందుబాటులో వుండే ప్రతి బంధువు తప్పక హాజరు అయ్యి ఎప్పటిలాగే ఈ 15 వ సేవా కార్యక్రమం కూడా విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాము ....ఎప్పటిలాగే ...హాజరు అయ్యే బంధువుల సమక్షంలో దాతల పేర్లు చదివి నగదు అందించబడుతుంది. ఇట్లు అడ్మిషన్స్... వివరాలకు సంప్రదించండి : పక్కి ఉమామహేశ్వర రావు, 93922 34863



## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం




- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
**Ge.kravi@gmail.com**
**లేదా 9652233372.**

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## ఓబీసీ సాధనకై నిర్విరామ కృషి

ఓబీసీ సాధనకై నిర్విరామ కృషి చేస్తున్న శిష్టకరణం సమాజ జాతీయ అధ్యక్షులు డి వి కృష్ణారావుశిష్టకరణం.................. ఈరోజు తేదీ 1. 9. 2022 గురువారం ఉదయం తమ కార్యవర్గ సభ్యులు తో రాజ్యసభ సభ్యులు MP ( ఓ.బీ.సీ మోర్చా అధ్యక్షులు , అతి కీలక పార్లమెంటరీ బోర్డు మెంబర్ , భారతదేశ ఎన్నికల సంఘ సభ్యులు) అయినా గౌరవ డాక్టర్ కే.లక్ష్మణ్ గారికి మన కృష్ణారావు శిష్టకరణం తమ కార్య వర్గ సభ్యులు తో మర్యాదపూర్వకంగా కలసిన సందర్భంగా మన శిష్టకరణం సామాజికవర్గం ఓబీసీ జాబితాలో చేర్చుట కై తమ మద్దతు కావాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇట్టి దానిపై గౌరవ సభ్యులు స్పందించి మన సామాజిక వర్గానికి ఓబీసీ జాబితాలో చేర్చుట కై ఇప్పటికే NCBC కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సానుకూలం గా సిఫార్సు చేసిందని, అతి త్వరలో క్యాబినెట్ ఆమోదం పొంది పార్లమెంటులో ప్రవేశించుటకు సిద్ధంగా ఉందని గతంలో పలుమార్లు సంబంధిత మంత్రిత్వ శాఖ వద్ద ఈ విషయమై చర్చించడం జరిగిందని, అతి త్వరలో కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్న కులాలను OBC జాబితాలో చేర్చేందుకు సుఖంగా ఉందని తెలియజేయడం జరిగింది. 2. తదుపరి మరో రాజ్యసభ సభ్యులు (MP) OBC జాతీయ అధ్యక్షులు గౌరవ ఆర్.కృష్ణయ్య గారిని కూడా మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి మా శిష్టకరణం సామాజిక వర్గాన్ని OBC జాబితాలో చేర్చిన కై రాజ్యసభలో తమ వాదనలు వినిపించాలని విన్నవించి వినతిపత్రం అందించడం జరిగింది. దీనిపై గౌరవ సభ్యులు స్పందించి ఒక ఓబిసి జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యంగా రాజ్యసభ సభ్యునిగా ఇటువంటి వాదనపై రాజ్య సభలో చర్చించి, నా వాదనను వినిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అతి త్వరలో ఇరు తెలుగు రాష్ట్ర లలో BC కులాల లో ఉండి OBC జాబితాలో లేని కులాల వారందరిని సంఘటితం చేసి ఢిల్లీలో మన వాదన వినిపించుటకై తానే నాయకత్వం వహిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. 3. తదుపరి తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులతో కలసి శిష్ట కరణం సామాజికవర్గానికి ఓబీసీ జాబితాలో చేర్చుట కై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వినతిపత్రం ఇస్తూ, నేటికి తెలంగాణ బీసీ కమిషన్ ఏర్పాటై ఒక సంవత్సర కాలం గడిచి నందున,అద్యక్షులు మరియు కమిషన్ సభ్యులు కు సన్మానించడం అయినది. తదుపరి బీసీ కమిషన్ సభ్యులు ప్రసంగిస్తూ ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన శిష్ట కరణం కులాన్ని OBC జాబితాలో చేర్చుటకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడం అయినప్పటికీ, తక్షణమే తమ వినతి మేరకు మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళగలమని హామీ ఇవ్వడం జరిగినది. నిజంగా అన్ని విధాలా వెనుకబడిన మన కులానికి అన్ని రాజకీయ పార్టీలు మనసు పూర్తిగా మద్దతు ఇవ్వడంపై ఆనందంగా ఉన్నదని మన జాతీయ అధ్యక్షులు కృష్ణారావుశిష్టకరణ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ రోజు కార్యక్రమంలో పరిపాలనా కార్యదర్శి ఊరిటి పార్వతీశ్వర రావు ఉపాధ్యక్షులు డి వి రమణ మూర్తి శంకర్ పట్నాయక్, వెంకటేశ్వరరావు, పార్ధ సారధి, రోషన్ చక్రపాణి, సందీప్ మరియు ముఖ్య అతిధి గా విచ్చేసిన డబ్బీరు ప్రభాకర్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.





## బి. సి. కమిషన్ ను కలిసిన స్వా సభ్యులు

అఖిల భారత శిష్టకరణ, ఉమ్మడి రాష్ట్రాల శిష్ట కరణ ఐక్యతను చాటి చెబుతూ, మన జాతి మనుగడ పురోగతిని కాంక్షిస్తూ ఓబిసీ సాధన దిశగా తీవ్రంగా ప్రయత్నాలు జరుపుతున్న అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు, జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బెలగాం జయ బాబు డీవీ కృష్ణారావు గారిని హైదరాబాద్ లోని వారి నివాసం లో కుటుంబ సభ్యులతో సహా ఆత్మీయంగా కలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంఘం తరపున జయబాబు గారిని వారి కుటుంబ సభ్యులను సంయుక్తంగా డీవీ కృష్ణారావు గారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మన సామాజిక వర్గం భవిష్యత్తు కార్యాచరణ, ఓబీసీ సాధన, మన సామాజిక వర్గం అభివృద్ధి కి తీసుకోవాల్సిన అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సంఘం గౌరవ సభ్యులు రమణ మూర్తి, రాష్ట్ర కోశాధికారి ఉరిటి పార్వతీశ్వర రావు, యం. శంకర్ పట్నాయక్, అడిషనల్ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు కార్యదర్శి ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు



## కళా రంగం లో శిష్టకరణ యువతేజం

రామానాయుడు స్టూడియోలో గ్రాండ్ లాంచింగ్ అయిన వేద మూవీ ముందుగా వినాయక ఆలయంలో వేద మూవీ డైరెక్టర్ ప్రొడ్యూసర్స్ పూజ కార్యక్రమం జరిపించారు , ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి ఆర్పి పట్నాయక్ ఆర్టిస్ట్ అజయ్ గోస్ , విచ్చేసి మూవీ మంచి సక్సెస్ కావాలని వేదా టీం కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు , డేబ్యు డైరెక్టర్ దినకర్ మాట్లాడుతూ వేద సినిమాకి డైరెక్షన్ చేసే అవకాశం నాకు ఇచ్చినందుకు ప్రొడ్యూసర్స్ కి ధన్యవాదాలు తెలియజేశారు , హీరో దీపక్ మాట్లాడుతూ సింగరైన నేను హీరోగా రావటం చాలా ఎక్సైటింగ్ గా ఉందని ఈ అవకాశాన్ని కల్పించిన ప్రొడ్యూసర్స్ డాక్టర్ ఉలిభద్ర నరేష్ బాబుకి థాంక్స్ చెప్పారు అలాగే కళా రంగంలో యువతేజం ప్రొడ్యూసర్ డాక్టర్ ఉల్లిభద్ర నరేష్ బాబు మాట్లాడుతూ వేద అనే కంటెంట్ చాలా బాగుందని ఈ సినిమా ఖచ్చితంగా మంచి సక్సెస్ కొడుతుందని ఈరోజు కథ హిట్ అయితే అందరికీ మంచి సక్సెస్ వచ్చినట్టేనని ఆనందం వ్యక్తపరిచారు , ఇంకా ఈ కార్యక్రమంలో స్వా-హైదరాబాద్ సభ్యులు జాయింట్ సెక్రెటరీ దసిమంత్రి నరేష్ పట్నాయక్ , మీడియా సెక్రెటరీ ప్రతాప్ రాజ్ , సింగర్స్ హేమచంద్ర , అరుణ్ , కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## ఓబీసీ మంత్రిత్వ శాఖా కేంద్ర మంత్రి కి శ్రీ బంగారు లక్ష్మణ్ సిఫారసు లేఖ


Dr. K. LAXMAN M.Sc., Ph.D.
Member of Parliament, Rajya Sabha
National President, BJP OBC Morcha

DLI/KL/RS/2022/48 September 01, 2022

Dr. Virendra Kumar,
Hon'ble Minister of Social Justice & Empowerment,
Government of India,
New Delhi.

Dear Sir,

**Sub: Request for inclusion of Sistakaranam Caste in OBCs.**
**Ref: Representation No.05/AISKA/2022 dated: 1.9.2022.**

I have received a representation from the All India Sistakaranam Association, having its office in Hyderabad. The representation ref. No. 05/AISKA/2022 dated 1.9.2022, is self-explanatory as to the request of the said association for inclusion of the 'Sistakaranam' caste among OBCs for the facts and reasons set out therein.

I request you to kindly look into the representation for further study to include the said caste in OBC category thereby affording them the benefits thereof.

With regards,

Sincerely,

(Dr. K. Laxman)

Delhi : 302, Swarna Jayanti Sadan, Dr. B. D. Marg, New Delhi - 110001
Hyderabad : 1-10-6, Flat 102, Georgy's Ujjwala Apartment, Street 4, Ashok Nagar, Hyderabad - 500020
(Delhi) Ph : 011-23793697 (HYD) Ph : 040 2465 3535| Email: office.klaxmanmp@gmail.com

ఆలిండియా శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావుశిష్టకరణం వారి ఆధ్వర్యంలో గౌరవ రాజ్యసభమెంబరు అఖిల భారత OBC మోర్చ అధ్యక్షులు, ప్రముఖ పార్లమెంట్ బోర్డ్ సభ్యులు శ్రీ కె.లక్ష్మణ్ ( MP) గారిని శిష్టకరణబృందం (మన శిష్ట కరణం సామాజిక వర్గం OBC జాబితాలో చేర్చే విషయం కేంద్ర ప్రభుత్వం పరిధి లో ఉన్నందున) తన కార్యాలయం హైదరాబాదులో కలిసి శిష్టకరణాలను OBC లో చేర్చమని వినతిపత్రం అందజేయగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే 1-9-2022 నాడు గౌరవ సామాజికన్యాయం మరియు సాధికారత కేంద్రమంత్రివర్యులు డా. వీరేంద్రకుమార్ గారికి (Ministry of OBC) లేఖరాస్తూ మన వినతిపత్రాన్ని జతచేసి సిఫార్సు చేయడం జరిగినది. ఆ లేఖ ప్రతిని మన నాయకులు శ్రీ డి వి కృష్ణారావు శిష్టకరణం గారికి అందింది. ఈ అమూల్యమైన స్పందనకు గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ లక్ష్మణ్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

అలాగే శిష్టకరణఓబిసిసాధనసమితి జాతీయ కన్వీనరు మరియు ఆలిండియా శిష్టకరణసంఘం అధ్యక్షులు అయిన శ్రీ కృష్ణారావు వారి బృందానికి అభినందనలు తెలియజేసుకుంటున్నాము. వీరి నేతృత్వంలో శిష్టకరణ ఓబిసి సాధించగలమని నమ్ముతున్నాము.

విజయోస్తు----సదాశివుని లక్ష్మణ్ రావు

## శ్రీమతి రామ భార్గవి కు శ్రీ కృష్ణారావు చే సన్మానం

బి.సి. మహిళా సంక్షేమ సంఘం (ఆ.ప్ర) జనరల్ సెక్రటరీగా గా రాజ్యసభ సభ్యులు శ్రీయుత ఆర్. కృష్ణయ్య గారి తో నియమించబడిన మన శిష్ట కరణం మహిళ నాయకురాలు శ్రీమతి రమా భార్గవి మన శిష్ట కరణం జాతీయ అధ్యక్షులు కృష్ణా రావు శిష్ట కరణం గారికి మర్యాదపూర్వకంగా హైదరాబాద్ తన నివాసం లో కలిసినందుకు గాను సన్మానం చేస్తున్న జాతీయ అధ్యక్షులు కృష్ణా రావు శిష్ట కరణం.

SWA ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, శ్రీ డి.వి. రమణ మూర్తి, శ్రీ ఉరిటి పార్వతీశ్వరరావు, శ్రీ పార్థసారథి, శ్రీ కొట్టక్కి వెంకటేశ్వరరావు, శ్రీమతి. మాధురి కూడా హాజరయ్యారు.



## అతి త్వరలో చలో విజయవాడ

మన శిష్టకరణ ఆంధ్రప్రదేశ్ సంఘం Registered no. 63/79 రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు ిి, ప్రధాన కార్యదర్శి శ్రీ జయ ప్రకాష్ నారాయణ గారు 13 జిల్లా ల అధ్యక్ష కార్యదర్శి లు, 110 సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సుమారు 1000 మంది ముఖ్య నాయకులు మరియు ఆలిండియా అధ్యక్షులు D V. కృష్ణా రావు గారి ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో sistakarana కార్పొరేషన్ వలన మన కులం నకు జరుగుతున్న అన్యాయాన్ని గౌరవ ముఖ్యమంత్రి garki ,గౌరవ ముఖ్యమంత్రి గారి సలహా దారులు గౌరవ సజ్జల. రామకృష్ణ రెడ్డి i తదితర ముఖ్య నాయకులు ను కలిసి వివరాలు తెలియ పరచి మన కులం నకు న్యాయం చేయాలని అత్యధిక ఓటు బ్యాంక్ గల మాకు sistakarana కార్పొరేషన్ అధికారులు అన్యాయం చేస్తున్నారని మరియు మా కుల కాండిడేట్ కాబట్టి మాకు గౌరవ ముఖ్యమంత్రి i శ్రీ జగన్ మోహన్ రెడ్డి i వినిపిస్తున్న బయలుదేరి వెళ్ళుట కు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తేదీ సమయంలో త్వరలో తెలియ చేయడం జరుగుతుందని తెలిపారు.

## 'స్వా' కోర్ కమిటీ సమావేశం

స్వా కోర్ కమిటీ సమావేశం 28/09/22 ఉదయం 10 గంటలకు మియాపూర్ CVP శ్రీ S.V.రావు గారి ఇంట్లో జరిగింది మరియు ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు శ్రీ డబ్బిరు కృష్ణారావు శిష్టకరణం, శ్రీ శేషగిరిరావు, శ్రీ D.V. రమణ మూర్తి, శ్రీ బార్లీ విజయ కుమార్, శ్రీ శంకర్ పట్నాయక్, శ్రీ పార్వతీశం మరియు శ్రీ నరేష్ పట్నాయక్. పాల్గొన్నారు. ముఖ్యఅతిథి శ్రీకాకుళానికి చెందిన శ్రీ డబ్బిరు వాసు (గ్యాస్ వాసు) ని బృందం ఘనంగా సత్కరించింది. ఆయనకు వీడ్కోలు పలికిన తర్వాత కోర్ కమిటీ సమావేశం ప్రారంభమైంది మరియు కార్తీక వనభోజనం నవంబర్ 13, 2022 (ఆదివారం) BHEL క్యాంపస్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. వనభోజనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంటు సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ గారిని ఆహ్వానించాలని కూడా నిర్ణయించారు. హైదరాబాద్‌లో శిష్టకరణ భవన్ నిర్మాణానికి భూ కేటాయింపులపై చర్చించేందుకు గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ గంగుల కమలాకర్‌ను కలవాలని కూడా నిర్ణయించారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## రెండు కార్యక్రమాల లో శ్రీ ప్రభాకర్

1)_ఆచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, శ్రీమతి సుహాసిని ఆనంద్, శ్రీ జి వి యల్ నరసింహారావు గారు, ఆచార్య మలయవాసిని గార్లతో శేఖరమంత్రి ప్రభాకర్ 30 ఆగస్టు 2022 న మహాభారత నామకోశము పుస్తకావిష్కరణ సభలో ఆత్మీయ స్పందనలలోసంభాషిస్తూ, విశాఖ పబ్లిక్ లైబ్రరీ లో

2) తెలుగు భాషా దినోత్సవం రోజు అనగా వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు గారి జన్మదినం 29 ఆగస్టు 2022న సమైక్య భారతి సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నం లో జరిగిన సభలో గిడుగు వారి మనవడు గిడుగు నాగేశ్వరరావు గారిని కలవడం జరిగింది. వారి తాత గారు గిడుగు వారికి చదువు చెప్పిన వారు బెహరా బైరాగి పట్నాయక్ గారు శ్రీ ప్రభాకర్ గారి వంశస్థులు. అందుకు వారు ఆ విషయం చెప్పి ఆనందం వ్యక్తం చేశారు. గిడుగు నాగేశ్వరరావు గారితో సహృదయ సాహితి విశాఖపట్నం అధ్యక్షుడు కవి, రచయిత గత 42 సంవత్సరాల నుండి తెలుగు భాషకు సాహిత్యానికి సేవ చేస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్.



## శ్రీ హరిబాబు సన్మానం

ఒక సాధారణ శిష్ట కరణ కుటుంబములో శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి గ్రామములో పుట్టి గత 22 సం.ల క్రితం క్రీ.శే. శ్రీ ఆగూరు జగన్నాథరావు పట్నాయక్ గారి దగ్గర ఒక శిష్యుడు గా ప్రవేశించి ఆయన అడుగు జాడల్లో నడుస్తు ఆయన దగ్గర మంచి నడవడిక గౌరవ మర్యాదలు నేర్చుకొని ఆయన మెప్పు పొంది ఆయన తో నట్టుగా శిష్ట కరణ సంఘములో పేరు సంపాదించుకొని ఆయనకి ప్రియ శిష్యుడు గా జగన్నాథ రావు గారి కుటుంబములో ఒక కుటుంబ సభ్యుడు గా అలాగే ఉద్యోగ రీత్యా విశాఖ పట్నం వచ్చి ఇటు ఉద్యోగం చేస్తూ ఒక మంచి కుటుంబం అమ్మాయి వివాహమాడి విశాఖ జిల్లా శిష్ట కరణ సేవా సంఘం కంచర పాలెం సంఘం కార్యదర్శి గా అందరి పెద్దల ఆశీస్సులతో సహకారముతో మంచి గ్రూప్ నీ ఏర్పరచి మంచి సభ్యులను ఎంచుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ , ఉచిత వివాహ వేదికలు నిర్వహిస్తూ ఎంతోమంది అగ్రనాయకులు దగ్గర మంచి పేరు తెచ్చుకొంటు దాదాపు చాలా సంవత్సరాలు గా ఒక మంచి కార్యదర్శి గా అందరి సహకారం తో అన్ని రాష్ట్ర శిష్ట కరణ సంఘాలలో మంచి పేరు తెచ్చుకున్న శ్రీ బలివాడ హరిబాబు గారు విశాఖ జిల్లా శిష్ట కరణ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా మా విశాఖ శిష్ట కరణ సేవా సంఘం కంచర పాలెం సంఘం సభ్యులు అందరూ ఆధ్వర్యంలో మా కార్యదర్శి హరిబాబు గారిని ఈ రోజు స్థానిక లిల్లీపుట్ స్కూల్లో ఘనంగా సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి యున్నాం. మా హరిబాబు గార్కి ఆ దేవుడు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఇలాగే మంచి పేరు గుర్తింపు తెచ్చుకొని అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా మంచి పదవులు అధిరోహించాలని మా సంఘ సభ్యులు అందరూ ఆయనకు హృదయ పూర్వక ఆశీస్సులు అందించారు. అలాగే ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మాకు ఎప్పుడు ఏ కార్యక్రమం అయినా మాకు షెల్టర్ ఇస్తూ యున్న లిల్లీపుట్ స్కూల్ అధినేత శ్రీ బాలాజీ శైలజ ఉపాధ్యాయలను (వి. టి.బి. పట్నాయక్ గారి అబ్బాయి)

మా సంఘము తరపున సన్మానించడం జరిగినది. ఈ సమావేశానికి హాజరు అయిన సంఘ సభ్యులు అందరికీ ధన్యవాదములు.



## అక్కినేని స్టెప్స్ ...

విశాఖపట్నం నగరంలోని గాజువాక పరిధిలో అమరావతినగర్ రెసిడెన్షియల్ కాలనీ వాసులు వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 31-8-2022 నుండి 2-9-2022 వరకు జరుగుతున్న ఈ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. 1-9 -2022 నాడు రాత్రి జరిగిన డాన్స్ కార్యక్రమంలో హైలైట్ గా నిలిచారు మన శిష్టకరణ ప్రముఖులు, అమరావతినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సంఘం కార్యవర్గ సభ్యులు, గాజువాక శిష్టకరణ సంఘం అధ్యక్షులు, కళాకారులు, సాహితీకారులు శ్రీ బలివాడ సత్యారావు గారు. ఆలుమగలు సినిమాలోని ఎరక్కపోయి వచ్చాను ఇరుక్కుపోయాను... అనే అక్కినేని డాన్స్ చేసిన పాటకు తన స్టెప్స్ తో అక్కినేనిని మరిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



## ఘనంగా ఆదిత్య వాకర్స్ క్లబ్ వార్షికోత్సవం

05-09-2022 నాడు పాత శ్రీకాకుళం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఆదిత్య వాకర్స్ క్లబ్ 18 వ వార్షికోత్సవం వ్యవస్థాపకులు శ్రీ పోలు మహంతి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది

గత 18 సంవత్సరాలలో నడక ఆవశ్యకత గురించి చాటి చెబుతూ అందరి ఆరోగ్యం సామాజిక బాధ్యతగా వాకర్స్ పనిచేయుట శ్లాఘనీయమని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డా. బుడుమూరు రాజేష్ అన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం, సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన రోజున 18 ఏళ్ళక్రితం ఈ సంస్థ ప్రారంభించడం మంచి పరిణామం అని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీరాములు అన్నారు ఈ సందర్భంగా ఆదిత్యవాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, శ్రీకాకుళం వాస్తవ్యులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారిని, అలాగే టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయిని గా పనిచేస్తున్న వారి సతీమణి శ్రీమతి పోలుమహంతి (ప్రతాపరావు) సాయిసుజాత గారినీ, పలువురు ఉపాధ్యాయులనీ ఘనంగా సత్కరించారు. వారి అబ్బాయి చి. మనోజ్ పుట్టినరోజుసందర్భంగా అతిథులు శుభాకాంక్షలందజేశారు. కార్యక్రమంలో హిందీ మంచ్ ప్రచార కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, క్లబ్ అధ్యక్షులు శ్రీ గౌరీ శంకర్, కార్యదర్శి శ్రీ మన్మధరావు మరియు ఇతర వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్సు యాత్ర, సంక్షేమ పథకాల సహకారానికి వినతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల ఇన్చార్జి మరియు ఎమ్మెల్సీ గౌరవ శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన చైర్ పర్సన్ గౌరవ శ్రీమతి అనూష శశిధర్ పట్నాయక్ గారు, శిష్టకరణ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కంటిమహంతి వెంకటేశ్వర బెనర్జీ, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ కె మహంతి గారు, గౌరవ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు కార్యవర్గ సభ్యులు, వివిధ సంఘాల నుంచి వచ్చిన ప్రతినిధులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి, మన రాష్ట్రంలో జిల్లాల వారీగా ఉన్న మన శిష్టకరణ బంధువుల అభివృద్ధి కొరకు మరియు సంక్షేమ పథకలు అర్హులైన మన కుల బంధువులకు అందేటట్టు గా ఏర్పాటు చేయుటకు బస్సు యాత్ర ఏర్పాటు కొరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం కోరడం జరిగినది. దానికి వారు అంగీకరించారు. అతి త్వరలో రోడ్డుమ్యాప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయుచున్నాము.
కళ్లేపల్లి శంకర రావు, ప్రధాన కార్యదర్శి



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## అఖిల భారత స్థాయి శిష్టకరణ వధువు, వరుల పరిచయ వేదిక

కళ్యాణమస్తు కంచరపాలెం వారు అక్టోబర్ లో ఏర్పాటు.

ఈ వేదిక లో పేద శిష్టకరణ కుటుంబాలు ఒకరిద్దరికి గుర్తించి... పెళ్లికి కావలసిన విలువైన సామాగ్రి వితరణగా ఈ కళ్యాణవేదికలో అందించుటకు కృషి చేస్తున్నాం.

విశాఖ శిష్టకరణ సేవ సంఘం, కంచరపాలెం ఆధ్వర్యంలో అఖిల భారత స్థాయి వధువు, వరుల పరిచయ వేదిక 07.08.2022... సుబ్బలక్ష్మి కళ్యాణవేదికలో రిజిస్ట్రేషన్ చేసిన వివరాలుతో బుక్ ప్రింట్ జరుగుతుంది. రిజిస్టర్ చేయని వధువు, వరుల వివరాలు ఈ క్రింద నెంబర్ 8978080812 వి టి బి పట్నాయక్ గారి వాట్సాప్ కి పంపి నమోదు చేసుకోవలెను.

కంచరపాలెం సంఘం ఇప్పటి వరకు కేంద్ర స్థాయి లో శిష్టకరణ వివాహ పరిచయ వేదికలు ఏర్పాటు చేసి మన జాతి అబ్బాయి/అమ్మాయి ల వివాహాలకు చాలా దోహదపడిందని తెలుపుటకు చాలా సంతోషంగాను & గర్వంగా ఉంది. అతి త్వరలో మరో అఖిల భారత స్థాయి శిష్టకరణ వివాహ పరిచయ వేదిక ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది.

శిష్టకరణ బంధువులు ఈ సదవకాశం సద్వినియోగం చేసుకొని అబ్బాయి/అమ్మాయిల వివాహాలు త్వరగా అయ్యేలా సహకరించాలని మనవి. మీరు త్వరగా మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు నమోదు చేయించి, వివాహ పరిచయ వేదికలో మీరు & మీకు తెలిసిన మన శిష్టకరణ పెళ్లి కావాల్సిన అబ్బాయి/అమ్మాయిల వివరాలు నమోదు చేయించి, వారి కుటుంబ సభ్యులను భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి. అబ్బాయి/ అమ్మాయిల వివరాలు తేదీ 02.10.2022లోపు నమోదు చేసుకున్న వారివి మాత్రమే బుక్ లో ముద్రించబడును.

రిజిస్ట్రేషన్ చేసిన ... వదు -వరుల వివరాల పుస్తకం ఉచితంగా వేదిక రోజున అందించబడును.

వేదిక రోజు (రిజిస్టర్ చేసేవారు) వేదికకు రావడం వీలు కానివారు ముందుగుండా తెలియ జేయగలరు. కార్యస్థలం, తేదీ ప్రకటించ బడును.

వివరాలకు సంప్రదించండి

- హరిబాబు బలివాడ, ప్రధాన కార్యదర్శి ,

9177447083

## శ్రీమతి అనూష పట్నాయక్ బృందానికి స్టేషన్ లో శ్రీ తరుణ్ పట్నాయక్ కుటుంబం ఆతిధ్యం

ఇటీవల IAS సివిల్ సర్వీస్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి శిక్షణ పొందుతున్న మన శిష్ట కరణ బంధువు రాజమండ్రి వాస్తవ్యులు మదల తరుణ్ పట్నాయక్ గారి తండ్రి గారు శ్రీ మదల రవికుమార్ గారు రాజమండ్రి రైల్వే స్టేషన్ కు వచ్చి 'చలో విజయవాడ కార్యక్రమము విజయవంతంగా పూర్తి చేసుకుని 'తిరుగు ప్రయాణం చేస్తున్న శిష్టకరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష శశిధర్ పట్నాయక్ గారిని మరియు టీమ్ మెంబర్స్ అందరినీ అభినందించి రాజమండ్రి రైల్వే స్టేషన్ కు స్వయంగా వచ్చి శిష్ట కరణ సంఘం నాయకులను ప్రతినిధులను రాజమండ్రి స్టేషన్ లో కలిసి శిష్ట కరణ కులానికి చేస్తున్న కృషి ని అభినందించి అందరికీ అల్పాహారం ఏర్పాటు చేసి తన బంధుప్రీతి ని కులం పట్ల హృదయ పూర్వక ప్రేమానురాగాలు వ్యక్త పరిచి నందుకు శ్రీ రవికుమార్ గారికి మరియు వారి కుటుంబ సభ్యులు అందరికీ ఎ. పి. శిష్ట కరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష శశిధర్ పట్నాయక్ మరియు టీమ్ మెంబర్స్ అభినందిస్తూ హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు భవిష్యత్తులో మదల తరుణ్ పట్నాయక్ గారు అత్యంత ఉన్నత స్థితికి చేరుకుని కన్న తల్లి దండ్రుల కు శిష్ట కరణ కులానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని అందరూ ముక్త కంఠంతో హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.



## కళాకారులు, భక్తులతో తిరుమలకు పాదయాత్ర

శ్రీ అవిలాల శ్రీధర్, సాంప్రదాయ కళల పరిరక్షణా సంస్థ, గొల్ల చీమనపల్లి గ్రామం బైరెడ్డి పల్లి మండలం, ఏ. ఎస్ ఫౌండేషన్ తరుపున కోట నుండి తిరుమల వరకు కళాకారులు, భక్తులతో పాదయాత్ర సెప్టెంబర్ 24 న చేపట్టారు




## శిష్టకరణాల సంక్షేమానికి కృషి

శిష్టకరణాలు సంక్షేమానికి అన్నివిధాల కృషే చేస్తున్నామని స్టీల్ ప్లాంట్ కో-ఆపరేటివ్ స్టోర్స్ మాజీ డైరెక్టర్ మంత్రి మోహన్‌రావు పట్నాయక్ అన్నారు.

కూర్మన్నపాలెం శిష్టకరణాలు అసోసియేషన్ సమావేశం సంత మామిడితోట కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ శిష్టకరణాలను ఓబీసీలోచేర్చేందుకు రాష్ట నాయకత్వంతో కలిసి పనిచేస్తున్నామన్నారు. శిష్టకరణాల్లో ఆర్ధికంగా వెనక బడిన వారికి సహాయం చేయుటలో కూర్మన్నపాలెం శాఖ ఇతరశాఖలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అసోసియేషన్ కార్యదర్శి, అద్యక్షులు డి. సత్యా రావు, పీఎస్పీఎన్. గోపాల్ మాట్లడుతూ కూర్మన్నపాలెం శాఖ విద్యా, వైద్యంకు అధిక ప్రాధన్యత ఇస్తూ పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అసోసియేషన్ బలోపేతానికి చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో సర్వ శ్రీ ఎంపీ. జస్థాన్ ఉర్వం ప్రసాద్, మంత్రి నరసింహామూర్తి, శేఖరమంత్రి శ్రీనివాసరావు, రవీంద్ర రమేష్, గురునాథం, గర్భం నాగేశ్వరరావు పట్నాయక్, బాబుపట్నాయక్, గణపతిరావు పాల్గొన్నారు.



## అమరావతి నుండి అరసవెల్లి కి పాదయాత్ర

అమరావతి నుండి అరసవెల్లి పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారు... దేవినేని ఉమామహేశ్వర రావు గారు... మాజీ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ నారాయణరావు గారు... మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాసు గారుపాల్గొన్నారు.

అక్కు మహంతి రాజా కన్వీనర్, ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్ట కరణం సాధికార సమితి



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## "ప్రభా కిరణాలు" పుస్తకావిష్కరణ

ప్రముఖ కవి శేఖరమంత్రి ప్రభాకర్‌రచించిన. నిత్య జీవిత వాస్తవాల కవితల సమాహారం ప్రభాకిరణాలు పుస్తకావిష్కరణ సభద్వారకానగర్ పౌర గ్రంథాలయంలోజరిగింది. సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమంలో ఆచార్య పి. ఎస్,అవధాని చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజంలో సనాతన ధర్మం, నైతిక విలువలపై దృష్టి సారించి సమాజహిత రచనలు కవులు చేయాలన్నారు. విలువైన కవితలను రచించిన ప్రభాకర్‌నుఅభినందించారు. సభాధ్యక్షుడు ఎల్. ఆర్.స్వామిమాట్లాడుతూ సమాజంలో ప్రక్షాళన చేయాల్సినఅగ్యతలను కవిత్వం ద్వారా ప్రజలకు అందించినమాజ శ్రేయస్సుకు దోహదం చేసేవి ప్రభాకిరణాలు అని, కవి సమాజంతో నడుస్తూ సమాజాన్నిముందుకు నడపాలన్నారు. ఆచార్య వి. బాలమోహనదాసు మాట్లాడుతూ రోజుకొకటి చొప్పున 866 పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య అవధాని రోజుల నుంచి ప్రభాకిరణాలు ప్రసరిస్తున్న శేఖరమంత్రి. ప్రభాకర్‌ను అభినందించారు. ఆచార్యవేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ గ్రంథంలోని ఖండికలు విషయ వైవిధ్యం కలిగి మానవీయసంబంధాలు, ఆధ్యాత్మిక అంశాల తత్వాన్ని రచయిత చక్కగా వర్ణించాడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు, కలంస్నేహితుల కళావేదిక అడ్మిన్స్

శ్రీ కరకవలస గౌరిప్రసాదరావు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు, బలివాడ హరిబాబు, అమరావతి మెట్రో (రైల్వే) మేనేజింగ్ డైరెక్టర్ యు జె ఏం రావు గా, మిత్రులు సాహితి అభిమానులు, భారతనిధి ఫౌండేషన్.... వ్యవస్థాపకులు, సంఘ సేవకులు, ఆడిటర్ డబ్బీరు గోపికృష్ణ ృ, సాహోమాసపత్రిక సంపాదకులు... సాహితీవేత్త ఇందూరమణ, ఆర్. కె పట్నాయక్ (రామతాత), తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ కు "లేఖ" హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిఅయి చేసుకుంటుంది.



## గాజువాక సంఘ నూతన కార్యవర్గ సమావేశం



స్థానిక S.B.T హోటల్ గాజువాక లో అత్యంత ఆత్మీయం గా జరిగిన ఈ కార్యక్రమంలో తీర్మానాలు లోటుపాట్లు కరోనా సమయాన ఎంతోమందిని కోల్పోయామన్న బాధ ఏకార్యము చేయలేక పోయాం ఇదంతా ఒకెత్తు అయితే గాజువాక కార్యవర్గం ఆర్థికం గా ముందంజవేయాలని ప్రెసిడెంట్ బలివాడ సత్యారావు పిలువు నిచ్చారు సభ్యుల అందరి మనోభావాలను మన సంఘం తీసుకొని ముందుకెలుతుందని కార్యదర్శి శ్రీ బానంగి తిరుపతిరావు చెప్పారు కోశాధికారి గా నాబాధ్యతలు నిర్వర్తిస్తాని సభాముఖంగా బగ్గాం కూర్మారావు చెప్పారు మిగతా కార్యవర్గ నామినేటెడ్ పదవులు కూడ సభ్యుల అంగీకారంతో జరిగింది. అలాగే కార్తీక సమారాధన కోసం ముందుగా ప్రణాళిక వేసుకొని ఆత్మీయ బంధువులందరిమధ్య జరుపుకోవడం కోసం గాజువాక లో కుటుంబాలు వివరాలు సేకరణ సంఘం బలోపేతానికి కృషి చేయగలమని ప్రతి ఒక్కరు హామి ఇచ్చారు ఈ సమావేశంలో మిగతా నామినేటెడ్ పోస్టులు కూడా సభ్యుల అభిప్రాయాలు అంగీకారంతో భర్తీ చేయడమైనది గౌరవ అధ్యక్షులు గా కరకవలస గౌరీప్రసాద్ కన్వీనర్ గా ప్రతాపరావు శ్రీనువాసరావు సంయుక్త కార్యదర్శి గా సివ్వాం రమేష్ జాయింట్ కోశాధికారి గా డబ్బీరు హరి కుమార్ గార్లని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో శ్రీమతి విజయలక్ష్మి శ్రీమతి జయలక్ష్మి శ్రీమతి విజయకుమారి శ్రీమతి బి.విజయ కరకవలస ప్రసాద్ m.సత్యనారయణ సివ్వాం రమేష్ k.శ్రీహరి సమావేశంలో పాల్గొన్నారు కార్తీకమాసం వన సమారాధన కోసం కూడా ముందుగా విరాళాలు ప్రకటించిన వారిలో గాజువాక సంఘం ముందుంది అని చెప్పుకోవచ్చు ఈ వేదిక ఆధ్వర్యంలో ముందుగా బలివాడ సత్యారావు 15 వేలు ప్రకటించారు.

శ్రీ బానంగి తిరుపతిరావు 10వేలు, శ్రీ డబ్బీరు శ్రీకాంత్ 10వేలు, శ్రీ మంత్రి సత్యారావు 6వేలు, శ్రీ బగ్గాం కూర్మారావు 5వేలు,శ్రీ ముంగండ ప్రసాద్ 5వేలు ,శ్రీ డబ్బీరు హరి కుమార్ 5వేలు, శ్రీ బి.విజయ 5వేలు శ్రీ లకనాపురం రమణమూర్తి 6500/-ీరీ వంతరాం శ్రీనువాసరావు 2వేలు ప్రకటించారని తెలియజేస్తూ! మొత్తం రూ , 69,500 మొదటి కార్యవర్గ సమావేశం లోనే సమకూరడం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఇలాగే మన సంఘం ఆర్థికంగా కులం పటిష్టత కులం అభివృద్ధి చెందాలని పలువురు సభ్యులు కోరారు

మొదటి కార్యవర్గం సమావేశం నకు అన్నివిధాలా సహకరించిన కరకవలస ప్రసాద్ గారికి అభినందనలు తెలిపిన గాజువాక శిష్ట కరణం సంక్షేమ సంఘం అధ్యక్షకార్యదర్శులు శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ బానంగి శ్ర తిరుపతిరావు

## పదోన్నతి కి సత్కారం

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు మిత్రుడు, భీమిలి డైట్ కళాశాల బ్యాచ్ మేట్ అయిన శ్రీ కె శ్రీనివాస్ నాన్ కేడర్ ఎస్పీగా ఇటీవల పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన మిత్రబృందం 9-9-2022 నాడు శ్రీకాకుళంపట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఘనంగా సన్మానించింది. 1990-91లో భీమిలి డైట్ కళాశాలలో తమతో పాటు శిక్షణ పొందిన శ్రీనివాస్ ఇప్పుడు ఎస్పీగా పదోన్నతి పొందడం తమకు ఆనందంగా ఉందని డైట్ కళాశాల మిత్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తమతో పాటు డైట్ లో శిక్షణ పొందుతూనే శ్రీనివాస్ అనేక పోటీపరీక్షలకు హాజరై ఏసీటీవోగా కూడా పని చేశారని, గ్రూప్-1లో ఉత్తీర్ణత సాధించి ఎస్పీగా ఎదగడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో శ్రీమతి పోలుమహంతి (ప్రతాపరావు) సాయి సుజాత, శ్రీ పొట్నూరు శ్రీనివాసరావు, శ్రీమతి శాంతి, శ్రీ ఈశ్వరరావు, శ్రీ రామారావు, శ్రీ నాగేశ్వరరావు, శ్రీమతి విమల, శ్రీమతి ఉష మరియు శ్రీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ మెడికల్ క్యాంపు

లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెడికా వారి ఆధ్వర్యంలో 26-9-2022 నుండి 5-10-2022 వరకు విజయవాడలో జరుగుతున్న ఉచిత మెడికల్ కేంపు లో ముఖ్యభూమిక పోషిస్తున్న మన శిష్టకరణ మానవతావాది, సేవాతత్పరులు, మెడికల్ హోల్ సేల్ వ్యాపారస్తులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్టు ఛైర్మన్ - మెడికల్ కేంప్స్, కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ గుమ్మా ఉమాశంకరరావు గారికి అభినందనలు తెలియజేస్తూ ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నాము.



## రాజమహేంద్రవరం ఎమ్మెల్యేకు సమస్యల ఏకరువు.

శశిష్టకరణ నాయకులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, ఎమ్మెల్యే (రాజమహేంద్రవరం తూర్పు) ని కలిసి, వారి సామాజిక సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ బృందంలో రాజమండ్రి మాజీ కార్పొరేటర్ బట్లంకి ప్రకాష్, ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, భూపాల్, రౌతుల సత్యనారాయణ మూర్తి, రాజా సూర్యచంద్ర ఉన్నారు.

- అక్కు మహంతి రాజా కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్టకరణ సాధికార సమితి



# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్

## శిక్షా కీ బాత్: 'న్యూస్ ప్లస్ 21' లో

ఛత్తీస్‌గఢ్ స్థానిక ఛానల్ 'న్యూస్ ప్లస్ 21' 16 సెప్టెంబర్ 2022న 'శిక్షాకీ బాత్' అనే ప్రత్యేక కార్యక్రమంలో రాయ్‌పూర్‌లోని తిలక్ భారతి స్కూల్‌ను ప్రదర్శించింది. షో హోస్ట్ శ్రీమతి ప్రియాంష లాజరస్ శ్రీమతి ఆర్తీ పట్నాయక్, ప్రిన్సిపాల్ తిలక్ భారతి స్కూల్‌ని ఇంటర్వ్యూ చేశారు. పాఠశాలల పనితీరు మరియు విద్యపై కోవిడ్ అనంతర ప్రభావాల గురించి ఈ ఇంటర్వ్యూ జరిగింది. పిల్లలు మరియు తల్లిదండ్రుల ప్రతిస్పందన, వారి మానసిక ప్రభావం పై చర్చించారు. ఈ మహమ్మారి సమాజంలో బాధ్యత మరియు జాగరూకత పెంపొందించింది. ఈ ఇంటర్వ్యూ సమాజంలోని ప్రతి తరగతి పై కోవిడ్ అనంతర ప్రభావాలను అర్థం చేసుకోవడంలో కూడా సహాయపడింది. కోవిడ్ కాలం అనేక ప్రతికూలతలు మరియు ప్రతికూల ప్రభావాన్ని కలిగించినా, అదే సమయంలో ఇటువంటి సవాళ్లను ఎదుర్కోవటానికి బహుముఖ విధానాలతో, సానుకూల మార్గాన్ని కనుగొనటానికి నేర్పింది.








## గర్బా నైట్ నిర్వహించిన మహిళా విభాగం









*ఛత్తీస్ ఘడ్ శిష్టకరణం నారి శక్తి వారు నిర్వహించిన గార్బా నృత్య కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. శ్రీమతి సరళ పట్నాయక్, శ్రీమతి ప్రతిభా పట్నాయక్ సారధ్యం లో సాగిన ఈ గార్బా వేడుక, దసరా ఉత్సవాల ప్రారంభ శంఖారావాన్ని పూరించింది. మన శిష్ట మహిళలు అందరు ఆరోజు రాత్రి ఉత్సాహభరితంగా గార్బా నృత్యాలు చేస్తూ దసరా సంబరాల్ని అంబరానికి చేర్చారు. ఈ ఉత్సవం దీప ప్రజ్వలనం తో ప్రారంభమై, కుమారి.సరళ పట్నాయక్ బృందం భక్తి గీతాలాపన తోను తరువాత కుమారి శ్యామల పట్నాయక్ గారి మాత సహస్రనామ స్మరణ తో ముందుకు సాగింది. అటుపిమ్మట సరదా నిండిన ఆటలతో ప్రేక్షకులని అలరించారు. కుమారి. జ్యోతి మరియు సుజాత దుర్గా ప్రసాద్ హులా హూప్ ఆటలో విజేతలుగా నిలిచారు. పాస్సింగ్ రింగ్ ఆటలో కుమారి గిరిజ మరియు పరిమళ విజయము సాధించారు.*

*-- ఆర్తి పట్నాయక్*

# సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## శిష్టకరణ సమాజానికి పట్టం కట్టిన వనితా వేదిక

**AIPSKA** వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఉమా మహేశ్వర్ రావు స్థాపించిన వనితా వేదిక మన సంఘంలోని బహుముఖ ప్రజ్ఞావంతులైన మహిళలందరికీ ఒక నమూనా వేదిక. అపరిమిత సృజనాత్మకత మరియు వివేకంతో జ్ఞానాన్ని తీవ్రంగా మరియు సూక్ష్మంగా, ఉత్సాహంగా మరియు ఉత్పాదకంగా పంచుకునే విలువైన మరియు సంపన్నమైన కమ్యూనిటీ సమూహంలో భాగమయ్యే అధికారాన్ని ప్రతి సభ్యుడు ఆనందిస్తారు. యువతులందరూ ఉమా అంకుల్ అని ముద్దుగా సంభోదించే ప్రధాన వాస్తుశిల్పి శ్రీ ఉమా మహేశ్వర రావు గారి బ్రెయిన్ చైల్డ్ ఇది. అతను వినూత్న ప్రోగ్రామ్‌ల కోసం అద్భుతమైన ఆలోచనలతో వస్తారు. ప్రముఖ గృహిణులు, ఆదర్శ తల్లులు, ఉత్తమ గృహిణులు, కళాకారులు, కవులు, రచయితలు మరియు గాయకులందరిలో శక్తిని ప్రేరేపించడానికి గ్రూప్ హెడ్ ఇంధనాన్ని నింపుతుంది. ప్రారంభంలో, అతను రోజు వారీగా దినచర్యను కేటాయించారు మరియు క్రమంగా వివిధ రూపాలు మరియు శైలులలో పాడటం వంటి అధునాతన దశలుగా అభివృద్ధి చెందారు. ఇంటీరియర్ డిజైనింగ్ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ అంటే హోమ్ డెకర్‌లో నైపుణ్యాన్ని ప్రేరేపించడానికి అతను దినచర్యను రూపొందించారు. అనేక ఆసక్తికరమైన విషయాలు హౌస్ కీపింగ్‌లో తేలుతూ ఉంటాయి, అద్భుతమైన కళాత్మక నాణ్యత చర్చను పొందేందుకు మరియు ఆహారం మరియు వంటల యొక్క కొత్త పద్ధతుల గురించి నేర్చుకోవడానికి, సంప్రదాయాలు మరియు సంస్కృతికి సంబంధించిన సానుకూల జ్ఞానాన్ని పొందేందుకు బహిరంగపరచడంను చొప్పించారు. శ్రీమతి రాజకుమారి పాత్రో మేడమ్ మరియు శ్రీమతి కుప్పిలి రాజేశ్వరి మేడమ్ వంటి సీనియర్ లేడీలు మరింత స్నేహపూర్వకంగా మరియు ఆప్యాయంగా ఉంటారు మరియు సభ్యులను ప్రేరేపించడానికి ముందుకు సాగారు మరియు శ్రీమతి విజయ వంటి బహుముఖ ప్రతిభావంతులైన మహిళలందరి సాంగత్యాన్ని కూడా ఆనందిస్తారు. , శ్రీమతి ప్యారీ ప్రసాద్ మరియు శ్రీమతి భారతి పాత్రో, వైజాగ్ నుండి ఉత్తమ గాయకులు మరియు కళాకారులు, శ్రీమతి శ్రీశైల, శ్రీమతి పక్కి స్మిత కూడా వైజాగ్ నుండి. శ్రీమతి బెహరా శ్రీదేవి, శ్రీమతి బెహరా రమణి, శ్రీమతి ఎన్ కవిత, హైదరాబాద్ నుండి శ్రీమతి మంత్రి సత్య కవిత, ముంబయి నుండి శ్రీమతి సబిత, వరంగల్ నుండి శ్రీమతి పి రాగ చంద్రిక, శ్రీమతి సంధ్యా రాజ్ మంత్రి మరియు రాయ్‌పూర్ నుండి శ్రీమతి ఆర్తీ పట్నాయక్. ఖరగ్‌పూర్ నుండి శ్రీమతి డి.అనురాధ, శ్రీమతి వీణా వాణి, శ్రీమతి రమ. శ్రీమతి కవితా పట్నాయక్, ఢిల్లీ నుండి శ్రీమతి డి.శిల్ప, అహ్మదాబాద్ నుండి శ్రీమతి రష్మీ శశాంక్, చెన్నై నుండి శ్రీమతి వందనా ఆదివిష్ణు. శ్రీమతి మాధవి, శ్రీమతి పద్మజ, శ్రీమతి మాల్తీ, శ్రీమతి సరోజిని, ఇంకా చాలా మంది సభ్యులు శిష్టకరణం విజ్ఞాన సాగరంలో అంతులేని శక్తి ప్రవాహాలలో పాల్గొంటారు. చురుకైన సభ్యులు ఒకరితో ఒకరు స్నేహపూర్వకంగా ఉంటారు. 'మీ స్నేహితులు ఎవరో చెప్పండి, మీరు ఎవరో నేను మీకు చెప్తాను' అనే సామెత నిజమని రుజువు చేయడం ద్వారా చురుకైన సభ్యులు ఒకరితో ఒకరు స్నేహపూర్వకంగా మెలగుతారు. నేను పేర్లు మిస్ అయితే క్షమించండి


శ్రీమతి రాజేశ్వరి మనవరాలు కుందన క్రియేటివిటీ


శ్రీమతి రమణి


శ్రీమతి విజయ జె


శ్రీమతి రాజేశ్వరి


శ్రీమతి సాయిరామ్ అనిత












## వనితల నుండి క్రోచెట్ & ఎంబ్రాయిడరీ

## వనితా వేదిక ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

శ్రీ వాడాడ ఉమా మహేశ్వరరావు గారి పర్యవేక్షణలో వనితా వేదిక ఈ సారి ఉపాధ్యాయ దినోత్సవాన్ని వర్ణరంజకంగా జరుపుకుంది . **AIPSKA** గౌరవ అధ్యక్షులు శ్రీ రమేష్ పట్నాయక్ గారు, తమ ప్రారంభ ఉపన్యాసం లో 21వ శతాబ్దపు బోధనా నైపుణ్యాలని ప్రతి ఔత్సాహిక అధ్యాపకుడు అందిపుచ్చుకోవాలని కోరారు. **AIPSKA** కార్య నిర్వాహక అధ్యక్షులైన శ్రీ ఉమా మహేశ్వర రావు గారు, జీవితంలో ఉపాధ్యాయుల పాత్రని అందంగా, భక్త కబీర్ దోహే లతో ఉదహరించారు . వృత్తి రీత్యా అధ్యాపకురాలైనటువంటి **AIPSKA** మహిళా విభాగం అధ్యక్షురాలైన శ్రీమతి రాజకుమారి పాత్రో గారు తమ ఉపన్యాసంలో, "మనం కేవలం విజ్ఞ్యానాన్ని మాత్రమే అందిస్తూ సమాచారాన్ని బదిలీ చేసే సాధారణ ఉపాధ్యాయులు గా మాత్రమే కాక సుసంపన్నమైన ప్రగతిశీల సమాజానికి వాస్తుశిల్పులుగా నిలిచేందుకు నిత్యం ప్రయత్నించాలని" హృదయపూర్వకంగా అభిలషించారు. శ్రీమతి ఆర్తి పట్నాయక్ ఒక చక్కని పాట మరియు పద్యం తో అలరించారు . శ్రీమతి రాగాచంద్రిక గారు ఈ కార్యక్రమ నిర్వహణకు సాంకేతికంగా సహకరించడంతో పాటు తలిదండ్రులకు అధ్యాపకుల తరపున యోగ్యమైన చక్కని సందేశం అందించారు. శ్రీమతి భారతి పాత్రో, శ్రీమతి ప్యారి ప్రసాద్ గారు అధ్యాపకుల పై చక్కని గానం చేశారు . ఈ కార్యక్రమానికి తిలక్ భారతి పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ ఉత్సవం కొసమెరుపు మేళవించింది.

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## సురవరం మనవరం పుస్తకములో మూర్తి కవితకు చోటు



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాడు అంచనా సురవరం ఘనవరం పుస్తకావిష్కరణ జరుగునని గంటా మనోహర్రెడ్డి, పి.బడే సాబ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పుస్తకములో126 మంది కవులు రాసినవి ఎంపిక చేయడం జరిగిందని, వారందరికీ అతిధుల చేత సన్మానం చేస్తామని తెలిపారు ఇందులో భాగంగానే తెలుగు వెలుగు సాహిత్య వేదిక అధ్యక్షుడు ప్రముఖ కవి ,వాస్యకవి, వికటకవి ,సహాస కవి, సేవారత్న కళారత్న మూర్తి కి సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకు గాను సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు మూర్తి. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ ,తెలంగాణ స్టేట్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి. హరికృష్ణ ,అదనపు కలెక్టర్ మేద్చల్ ఏనుగు నర్సింహారెడ్డి, తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షులు మంత్రి శ్రీదేవి లక్ష్యసాధన ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞ రాజు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, అర్ధ చంద్ర ప్రకాళ్ రెడ్డి ,డాక్టర్ కృష్ణమూర్తి ,విష్ణువర్దనైడ్డి విజయనగరం /ఆంధ్రపత్రిక : గోల్కొండ సాహిత్య కళా సమితి అవిష్కరణ కర్త ,తదితరులు పాల్గొంటారు.

## చిత్ర కవితలు









ఈ నెల చిత్ర కవితలు...శ్రీ గౌరీప్రసాద్ కారకావలస నిర్వ్హాణలో ప్రతి బుధవారం నిర్వహించగా 40-45 శిష్టకరణ కవులు తమ కవితలు పంపారు.

మీరు కూడా చిత్రాలు చుస్తే తప్పక కవితలు రాయాలనే ఉత్సహాహం వస్తుంది

## మినీ కవిత ప్రక్రియ

ఈ మినీ కవిత లఘు ప్రక్రియ ఆధునిక తెలుగు సాహిత్యంలో బాగా ప్రాశస్త్యం పొందింది .
దాని గురించి తెలుసుకుందాం !
మినీ కవిత
70, 80 దశకాల నుండి ప్రాధాన్యత సంతరించుకుంది .
అద్దేపల్లి రామ్మోహన్ రావు , జీవీ పూర్ణచంద్ , రావి రంగారావు ,
సింగపల్లి అశోక్ కుమార్ వంటి ప్రముఖులు ప్రచారం చేశారు'
1)సుమారు 10 వరసలు మించకుండా ఉండాలి. తక్కువ వున్నా
పర్వాలేదు .సాధారణంగా 4 నుండి 10 వరుసలు మధ్యలో ఉంటాయి
.2)శీర్షిక ఉండాలి
3)కొసమెరుపు ఉండాలి .

అనాథ గీతం
ఓనమాలు
నేర్పిన పల్లె
ఆనవాలు కోల్పోతోంది !
ఆది ప్రణవ నాదం
అనాథ గీతం
పాడుతోంది !
----పి.లక్ష్మణరావు.

ఇలా వ్రాయాలి మినీ కవితలు

# సౌభ్రాతృత్వ పుట — వ్యవస్థాపక సీమ







శ్రీ కూరాడ నారాయణ మూర్తి ,ఎలెక్ట్రానిక్ ఇంజినీర్, ఎం.బి.ఎ, అనకాపల్లికి చెందినవారు మరియు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు, ఇంటీరియర్ డిజైన్‌లో ముఖ్యంగా వంటగది మరియు వార్డ్‌రోబ్ డిజైన్ మరియు తయారీలో అపారమైన అనుభవం ఉంది.

తన గొప్ప అనుభవంతో ఆరేళ్ల క్రితం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో యూనిక్రాఫ్ట్స్ పేరుతో ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఇప్పుడు UNIQRAFTS అధిక నాణ్యత గల వంటశాలలు, వార్డ్‌రోబ్ మరియు ఫర్నీచర్ సొల్యూషన్‌లతో ప్రత్యేకమైన డిజైన్స్ తో వినియోగదారుల కు అందిస్తోంది.

శ్రీ నారాయణ మూర్తి మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని జీడిమెట్లలో మా అత్యాధునిక ఫ్యాక్టరీ ఉంది. తాజా ఇటాలియన్ మెషినరీ మరియు డిజైన్‌లతో, “ఆధునిక డిజైన్‌లు మరియు ఫినిషింగ్‌లు మా బలం ” అని మేము నమ్మకంగా వాగ్దానం చేస్తున్నాము, ఈ రోజు, డిజైన్, మెటీరియల్‌ల వాడకం, రిఫైన్డ్ ఫినిషింగ్‌లు మరియు వివరాలపై దృష్టిని నైపుణ్యంగా కలిపి సౌకర్యవంతమైన కిచెన్ మరియు వార్డ్‌రోబ్ స్పేస్‌లు రోజువారీగా వాడకం లో సౌకర్యవంతముగా ఉంటాయి.

మన కమ్యూనిటీ యువత కి అవసరమైన సేల్స్,టెక్నికల్ ఓరియెంటెడ్ ఉద్యోగాలు అందించడానికి మరియు మన కమ్యూనిటీ ప్రజలకు గృహ ఇంటీరియర్‌ల తయారీ మరియు ఇన్‌స్టాలేషన్‌కు సహేతుకమైన ఖర్చు తో అందించడానికి సిద్ధంగా ఉన్నాము. ”లేఖ తన భవిష్యత్ ఆవిష్కరణలకు శుభాకాంక్షలు తెలుపుతుంది.






# వివాహ వేదిక




SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

**వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.**

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సంతోష్ కుమార్ |
| ఇంటిపేరు | అంపాలం |
| తండ్రి పేరు | ఎ.తారకేశ్వరరావు |
| గోత్రం | శ్రీవాస్చా |
| పుట్టిన తేది | 30-Jun-1990 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 9" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి సెంచరీ హార్నేషన్స్ లిమిటెడ్, |
| పనిచేసే స్థలం | ఖరాగ్పూర్, డబ్ల్యూబి |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | డిగ్రీ, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | ఉదయ్ కుమార్ |
| ఇంటిపేరు | డవ్వీరు |
| తండ్రి పేరు | డి.నాగభూషణరావు |
| గోత్రం | కాస్యిజా |
| పుట్టిన తేది | 20-Sep-1988 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 5' 7" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | వ్యాపారం ప్రింటింగ్ ప్రెస్ |
| పనిచేసే స్థలం | పలాస్సం, శ్రీకాకుళం |
| విద్యార్హత | HSC / INTER |
| ప్రాధాన్యత | 10 వ తరగతి పైన, పాన్-ఇండియా, స్నేహపూర్వక |

| | |
|---|---|
| పేరు | వినయ్ |
| ఇంటిపేరు | బిప్రో |
| తండ్రి పేరు | బి.శివశంకర్ రావు |
| గోత్రం | నాగేశ్వరా |
| పుట్టిన తేది | 31-Jan-1992 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 2" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | వ్యాపారం బైక్ మెకానిక్ |
| పనిచేసే స్థలం | కోటబోమాలి, శ్రీకాకుళం, |
| విద్యార్హత | 10TH / SSC |
| ప్రాధాన్యత | హౌస్ కీపింగ్, స్నేహపూర్వక |



| | |
|---|---|
| పేరు | వి కె ఎస్ సాయి అమూల్య |
| ఇంటిపేరు | డవ్వీరు |
| తండ్రి పేరు | డి వి అనిల్ కుమార్ |
| గోత్రం | కాశ్యపా |
| పుట్టిన తేది | 25-Aug-1995 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఇన్ఫోసిస్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్వేర్, మంచి కుటుంబం, చక్కనైన |

| | |
|---|---|
| పేరు | నిహారిక |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | చంద్రశేఖర్ |
| గోత్రం | LOLIKESHA |
| పుట్టిన తేది | 18-Jul-1994 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి వారి టెక్, హైడ్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | సాఫ్ట్వేర్, హైదరాబాద్, బెంగళూరు, మెట్రోస్ |

| | |
|---|---|
| పేరు | ఆశిని |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | ఎం.నర్సింహమూర్తి |
| గోత్రం | కౌండిన్యస్ |
| పుట్టిన తేది | 7-Nov-1993 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | జోతి పట్నాయక్ |
| ఇంటిపేరు | డవ్వీరు |
| తండ్రి పేరు | డి.రమేష్ పట్నాయక్ |
| గోత్రం | కశ్యపా |
| పుట్టిన తేది | 17-Nov-1996 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 4'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి కోఫోర్జ్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్వేర్, పాన్-ఇండియా, |

| | |
|---|---|
| పేరు | గౌరీకళ్యాణి |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.వెంకటరమణ మూర్తి |
| గోత్రం | కౌండిన్య |
| పుట్టిన తేది | 3-May-1999 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ, జీతం, పాన్-ఇండియా |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ...*

# ప్రతిభాస్థలి

## సబితా, ముంబై నుండి క్రియేటివ్ కేకులు మరియు మఫిన్‌లు



ఫెరారోచితో చాక్లెట్ కేక్



డార్క్ చాక్లెట్ ట్రఫుల్ కేక్



డార్క్ చాక్లెట్ పర్వతం



చాక్లెట్ వనిలా శాండ్‌విచ్ ముక్కలు చేసిన కేక్



మంచు థీమ్ కోసం బ్లూ వనిలా



కూల్ ఐస్ కేక్



చాక్లెట్ టాపింగ్‌తో వెనీలా స్నో కేక్



చాక్లెట్ ఓవర్‌లోడెడ్ కేక్



స్ట్రాబెర్రీ మల్టీ కలర్ కేక్



పైనాపిల్ కారామెల్ కేక్



బటర్‌స్కాచ్ కేక్ కోసం ఆర్కిడ్ డెకర్



రెయిన్బో కేక్



రాస్ప్బెర్రీ జెల్తో వనిల్లా కేక్



బ్లాక్ కరెంట్ కేక్



రెడ్ వెల్వెట్ కేక్



పిస్తా/ స్ట్రాబెర్రీ/ వన్నీలా/ చోకోచిప్‌ల పూల టాపింగ్స్‌తో కూడిన చాక్లెట్ మఫిన్‌లు



సిల్వర్ డ్రాప్స్, స్ట్రాబెర్రీ జెల్, చెర్రీస్ డెకర్‌తో



బ్లాక్ కరెంట్ ఐస్ క్రీం

మ్యాంగో మఫిన్స్



ముంబైకి చెందిన శ్రీమతి సబితా పట్నాయక్ మణిపాత్రుని రుచికరమైన కేకులు మరియు మఫిన్‌లను సుందరమైన అలంకరణతో పంచుకోవడానికి 'లేఖ' ఆనందిస్తుంది. ఆమె వివిధ విషయాలను ఉత్సాహంగా అన్వేషిస్తుంది మరియు ప్రతి అంశాన్ని ఆస్వాదిస్తుంది. ఆమె శ్రీ MLN పట్నాయక్ భార్య మరియు వైజాగ్ కు చెందినశ్రీ KAN రావు పట్నాయక్ మరియు శ్రీమతి రమా మణి గారి కుమార్తె.; వైజాగ్ కు చెందిన శ్రీ MSV రమణ మూర్తి మరియు శ్రీమతి శారదాంబ గారి కోడలు.

# సౌందర్యమస్తు

## సౌందర్య చిట్కాలు

**1.మెరిసే ముఖం కోసం**



ప్రతిరోజూ 1 అలోవెరా ఐస్ క్యూబ్‌ను కాటన్ క్లాత్‌లో చుట్టడం ద్వారా ముఖానికి ఉపయోగించడం వల్ల ఇది రంధ్రాలను తగ్గించడానికి, మొటిమలను తగ్గించడానికి మరియు ముఖం ప్రకాశవంతంగా చేయడానికి సహాయపడుతుంది. ఇది మేకప్‌కు సరైన ప్రైమర్‌గా కూడా పనిచేస్తుంది.

**తయారీ:**-ఫ్రెష్ అలోవెరా గుజ్జును బ్లెండర్ జార్ లోకి తీసుకుని మెత్తగా పేస్ట్ చేసి ఐస్ ట్రేలో పోసి డీప్ ఫ్రీజ్ చేసి వాడండి.

**2.ప్రకాశించే అందమైన పాదాలు**



స్క్రబ్బింగ్ మిశ్రమాన్ని తీసుకుని మీ పాదాలను 5 నిమిషాల పాటు స్క్రబ్ చేయండి. ఇది మృత చర్మ కణాలను తొలగించి, ఛాయను కాంతివంతం చేస్తుంది మరియు పాదాలు మృదువుగా మరియు అందంగా కనిపిస్తాయి.

**తయారీ:**- 2 టీస్పూన్ల బియ్యప్పిండి, 2 టీస్పూన్ల శెనగపిండి, 1 టీస్పూన్ కాఫీ పొడి, 2 టీస్పూన్ పెరుగు మరియు ½ స్పూన్ పసుపు పొడిని తీసుకోండి. మందపాటి పేస్ట్‌లా చేసి, మీ పాదాలకు స్క్రబ్ చేసి, 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి.

**3.గోర్లు పెరుగుదల కోసం**



2 టీస్పూన్ల కొబ్బరి నూనెతో చిటికెడు ఉప్పు కలపండి మరియు దానిని పూయడానికి ముందు మీ గోళ్లపై రుద్దండి, గోళ్ళ నుండి మీ నెయిల్ పెయింట్స్ తొలగించబడిందని నిర్ధారించుకోండి మరియు ఆ మిశ్రమాన్ని మీ గోళ్లలో 15 నిమిషాలు వదిలి, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, గుడ్డతో ఆరబెట్టండి. ఇది మీ గోర్లు 2 రెట్లు వేగంగా పెరగడానికి సహాయపడుతుంది.

**4. నల్లటి మెడ, మోచేతులు మరియు మోకాళ్లకు గుడ్ బై చెప్పండి**



తాజా అలోవెరా ముక్కను తీసుకుని, ½ చెంచా బియ్యం పిండి మరియు ½ చెంచా అడవి పసుపు (కస్తూరి హల్దీ) వేసి మీ మెడ, మోకాలు, మోచేతులపై 5 నిమిషాలు స్క్రబ్ చేసి, 15 నిమిషాలు వదిలి, నీటితో శుభ్రం చేసుకోండి.

# ఆరోగ్యమస్తు

## ఆరోగ్యకరమైన నవరాత్రి పండుగ తినుబండారాలు

**1.శెనగ బర్ఫీ**



**కావలసినవి:**- 1 కప్పు వేయించిన వేరుశెనగ, ½ కప్పు జీడిపప్పు, ½ కప్పు పొడి చక్కెర, ½ చెంచా యాలకుల పొడి.

**తయారీ:**- మిక్సర్ గ్రైండర్ జార్ తీసుకుని అందులో శనగపిండి, యాలకుల పొడి వేయాలి. ఒక పౌడర్ చేయండి, ఒక గిన్నెలోకి తీసుకోండి. ఇలాగే జీడిపప్పు పొడి, పంచదార పొడి సిద్ధం చేసుకుని మెత్తగా కలపాలి. గుండ్రని ఆకారాన్ని చేయడానికి బంతులను సిద్ధం చేసి, ఆపై తేలికగా నొక్కండి. పిస్తాపప్పు మరియు కుంకుమపువ్వు తంతువులతో అలంకరించండి.

**ప్రయోజనాలు:**- వేరుశెనగలో ప్రోటీన్ మరియు ఫైబర్ యొక్క మంచి మూలం. ఇందులో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి మరియు కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి.

**2.రెస్టారెంట్ స్టైల్ లచ్చా ప్యాజ్**



**కావలసినవి:**- ఉల్లిపాయ ఉంగరాలు, ఐస్ వాటర్, కాశ్మీరీ కారం, చాట్ మసాలా, బ్లాక్ సాల్ట్, కొత్తిమీర, నిమ్మకాయ.

**తయారీ విధానం:**- ముందుగా ఉల్లిపాయ ఉంగరాలను ఐస్ వాటర్‌లో 10 నిమిషాలు నానబెట్టండి. తర్వాత మరో గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు మసాలాలతో సీజన్. కాశ్మీరీ మిరప పొడి, చాట్ మసాలా, బ్లాక్ సాల్ట్, కొత్తిమీర ఆకులు (సన్నగా తరిగినవి) వేసి, అన్ని వస్తువులను జోడించిన తర్వాత ½ నిమ్మరసం పిండి వేయండి మరియు ఉల్లిపాయలకు తేలికపాటి మసాజ్ చేయండి మరియు వడ్డించడానికి చేయడానికి సిద్ధంగా ఉంది.

**ప్రయోజనాలు:**- ఉల్లిపాయలో సేంద్రియ సల్ఫర్ సమ్మేళనం ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్, రక్తం గడ్డకట్టడం మరియు గుండె జబ్బులను తగ్గిస్తుంది.

**3.కొబ్బరి అన్నం**



**కావలసినవి:**- తాజా కొబ్బరి తురుము, కరివేపాకు, ఎండు మిర్చి, అల్లం తురుము, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు, వండిన అన్నం మరియు తడ్కా (జీలకర్ర, ఆవాలు, జీడిపప్పు, శనగ పప్పు (బెంగాల్ గ్రాము) మరియు ఉడద్ పప్పు (నల్లపప్పు).

**తయారీ:**- ముందుగా కడాయిలో నూనె 4-5 స్పూన్లు వేసి, ఆపై జీలకర్ర, ఆవాలు, ఎండు మిర్చి, పచ్చిమిర్చి, కరివేపాకు, తురిమిన అల్లం, జీడిపప్పు, శెనగ పప్పు, ఉరద్ పప్పు వేయాలి. కరకరలాడే వరకు బాగా వేగించండి, ఆపై తాజాగా తురిమిన కొబ్బరి ½ కప్పు వేసి, రుచికి ఉప్పు వేయండి. చివర్లో ఉడికించిన అన్నం వేయాలి. దీన్ని చక్కగా కలపండి మరియు సర్వ్ చేయడానికి సిద్ధంగా ఉంది.

**ప్రయోజనాలు:**- కొబ్బరిలో ఎముకల ఆరోగ్యానికి అవసరమైన మాంగనీస్ అధికంగా ఉంటుంది.



- బి. రశ్మి శశాంక్ ద్వారా హైదరాబాద్

# ఆరోగ్యమస్తు

## ప్రతి రోజునీరు నిర్విషీకరణ మరియు అల్పాహారం కోసం ఓట్స్ గంజి


How to Make Detox Water Ingredients

Water, fresh fruits and herbs are the only detox water ingredients you'll need.

- Water (purified, spring, mineral, etc.)
- Fresh fruit
- Cucumbers
- Mint


- Provides more energy
- Helps to suppress appetite
- Aids digestion
- Helps to burn fat and remove waste from the body (natural detoxifying process)
- Carries nutrients and oxygen to our cells
- Helps regulate blood pressure
- Stabilize heartbeat
- Regulates electrolytes
- Cushions joints
- Protects organs
- Healthier skin








What's more, it's loaded with nutrients and linked to numerous benefits.

Here are 9 health benefits of flaxseed that are backed by science, along with some easy ways to increase your intake.


పుదీనా మోజిటోస్

అవిసె గింజ

**రిఫ్రెషింగ్ డ్రింక్ : మింట్ వాటర్**

**పద్ధతి :**

1) 1 లీటర్ (1 బాటిల్) నీటిని తీసుకోండి

2) 5 పుదీనా (మింట్)ఆకులు మరియు ఒక సన్నని నిమ్మకాయ ముక్క జోడించండి

3) టేబుల్ మీద ఉంచండి మరియు మీకు దాహం అనిపించినప్పుడల్లా మీరు తాగవచ్చు చేయవచ్చు.

**చిట్కాలు:** గాజు కూజా/మగ్ లేదా ప్లాస్టిక్ వాటర్ బాటిల్ ఉపయోగించండి. రాగి లేదా ఏదైనా మెటాలిక్ టంబ్లర్‌ని ఉపయోగించవద్దు. నిమ్మకాయ ఆమ్ల స్వభావం కలిగి ఉంటుంది.

**ప్రయోజనాలు:** ఇది శక్తిని నింపుతుంది. ఇది ఒత్తిడి మరియు అలసట నుండి ఉపశమనం కలిగిస్తుంది. తేలికపాటి మరియు తిరిగి తాజా రుచిని ఇస్తుంది.

**ఆరోగ్యకరమైన వోట్స్ గంజి**

**కావలసినవి:**

1) ఓట్స్ : 2 టేబుల్ స్పూన్లు

2) అరటిపండు : 1

3) కాఫీ పొడి : 1/4 టీస్పూన్

4) తేనె : 1 టీస్పూన్

5) 1 గ్లాసు ఉడకబెట్టిన పాలు కొన్ని నీటితో

**పద్ధతి:**

1) మిక్సీ జార్ తీసుకొని అన్ని పదార్థాలను దశలవారీగా జోడించండి.

2) చక్కని మిక్సర్ కదిలించు

3) బాదం, వాల్‌నట్‌లు (అఖ్రోత్) మరియు ఖర్జూరం (ఖజూర్) వంటి డ్రై ఫ్రూట్స్ జోడించండి. ఒక్కొక్కటి 2 మాత్రమే.

**చిట్కాలు:**

1 వ్యక్తి కోసం అయితే చిన్న అరటిని ఉపయోగించవచ్చు. మీకు ఇష్టం లేకపోతే తేనెను దాటవేయవచ్చు. "అల్సి" గింజలు 1/4 టీస్పూన్ వేసి ప్రయత్నించండి.

**లాభాలు:**

ఇది ఫైబర్, ఐరన్, విటమిన్లతో కూడిన భారీ అల్పాహారం. ఇది సాధారణ మరియు సులభాన్ని తొలగించే వంట. ఇది నిండుగా ఉండి, ఎక్కువసేపు ఆకలి ఉండదు. ఇది విటమిన్, ప్రొటీన్, ఐరన్, ఫైబర్ మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లతో కూడిన మెత్తటి పదార్థం.

“నన్ను నమ్మండి. ఏదైనా పొందాలంటే కొంచెం వదులుకోవాల్సిందే. కేవలం 2 నిమిషాల్లోనే మంచి రుచితో కూడిన స్మూతీ. త్రాగండి మరియు మీరే తెలుసుకోండి! ఇది నా మరియు నా భర్త రోజువారీ ఉదయం భోజనం”

అంటున్నారు ముంబైకి చెందిన శ్రీమతి సబిత






## మన సాంప్రదాయ సంపద

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మన వజ్రాలను స్మరించుకుందాం

గురు బ్రహ్మ గురు విష్ణు, గురు దేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ, తస్మై శ్రీ గురవే నమః



...్వేపల్లి రాధాకృష్ణన్ చేతుల మీదుగా ...ార్డు అందుకుంటున్న, పార్వతీశ్వరరావు



...బూ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ...నంత జగన్నాథరావు

గురుదేవో భవ అనేది మన జాతీయ సంప్రదాయం. 'గు' అంటే చీకటి 'రు' అంటే పోగొట్టేది. మనలో అజ్ఞానపు పొరలను తొలగించి జ్ఞాన దీప్తిని వెలిగించే వాడు గురువు. ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర అతని వ్యక్తిత్వంలో కనిపిస్తూనే ఉంటుంది. నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి బోధన వృత్తికే తలమానికంగా బోధన వృత్తికే తలమానికంగా నిలిచిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ. ఆ మహనీయుని జన్మదినం ను ఉపాధ్యాయ దినోత్సవంగా, గురుపూజోత్సవంగా భారతదేశమంతటా ఎంతో గొప్పగా జరుపుకుంటారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మన గొప్ప శిష్టకరణం గురువులను స్మరించుకుందాం. శ్రీకాకుళం జిల్లా జలుమూరులోని బోర్డ్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ హెడ్మాస్టర్‌గా పనిచేసిన స్వర్గీయ శ్రీ డబ్బిరు అనంత జగన్నాథరావు 1961లో భారతదేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. తదుపరి 1963లో శ్రీకాకుళం జిల్లా గార మండలం కొర్ని గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న జగన్నాథరావు సోదరుడు స్వర్గీయ శ్రీ డబ్బిరు పార్వతీశ్వరరావు కూడా అప్పటి భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు.

వీళిద్దరిని కన్న తల్లిదండ్రులు నిజంగా గొప్పవారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శిష్టకరణాలందరు వారి పట్ల గర్వపడాలి మరియు వారిని స్మరించుకోవాలి. శ్రీ పార్వతీశం శ్రీ UJM రావు గారికి అమ్మ తరపు తాతయ్య. హైదరాబాద్‌లోని మలక్‌పేటలో నివాసం ఉండే స్వర్గీయ డబ్బిరు నారాయణరావు, H/o కమలమ్మ, శ్రీ జగన్నాధరావు కుమారుడు.

*అందించినవారు శ్రీమతి పట్నాయకుని రామ జ్యోతి,*

*W/o శ్రీ మహేష్ కుమార్, హైదరాబాద్*

# దివ్య చక్షువు



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

దివ్య చక్షువు అనగా మూడవ కన్ను, తెరచుకోవడము ఒక ఆనందమైన అనుభవము. గురువుల అనుగ్రహము ఉన్నపుడు ఇటువంటి దివ్యానుభవములు కలుగును. మూడవ కన్ను సాధారణంగా కనుబొమ్మల మధ్య ఉన్నట్లు చిత్రీకరించబడింది. మూడవ కన్నుతెరవడం అనేది హిందూ సంప్రదాయంలోనే కాకుండా ఇతర సంప్రదాయాలలో కూడా చర్చించబడుతుంది. సాధకులు కనుబొమ్మల మధ్య భాగంలో భౌతిక కళ్లతో లోపలికి చూస్తూ ధ్యానం చేస్తారు. ఇది ఒక సాధారణ అభ్యాసం కానీ ఇది మూడవ కన్ను తెరవడానికి దారితీయవచ్చు. మూడవ కన్ను శరీరంలో భౌతిక భాగం కాదు, కానీ సూక్ష్మ చక్షువుగా భావించబడుతుంది. సాధారణంగా ఇది తల మధ్యలో 'కేవ్ అఫ్ బ్రహ్మన్' అని పిలువబడే ప్రాంతంలో ఉంటుంది. మూడవ కన్ను తెరిచుకున్నప్పుడు, కనుబొమ్మల మధ్య ప్రాంతంలో సాధకులకు ఒత్తిడి కలగవచ్చును. దానికి సాధకులు కంగారు పడకూడదు, భయపడకూడదు. ఇది ఒక మంచి అనుభవంకి దారితీస్తుంది. మూడవ కన్ను వికసించినపుడు, ఒక వ్యక్తి వివిధ రంగులను చూడటం ప్రారంభించవచ్చు. అది వికసించే కొద్దీ ధ్యాన స్థితిలో దర్శనాలను చూడటం ప్రారంభిస్తారు. ఈ దర్శనాలు నిద్రలో ప్రజలు చూసే సాధారణ కలల నుండి భిన్నంగా ఉంటాయి. నిద్రలో వ్యక్తి మేల్కొని ఉండరు మరియు అతను లేదా ఆమెకు నిద్రపోతున్నట్లు తెలియదు. మూడవ కన్ను దర్శన సమయంలో పరిసరాల గురించి పూర్తిగా తెలుసుకుంటారు. ఈ దర్శనాలు మూడవ కన్ను నుండి కనిపిస్తాయి. వారు తమ భౌతిక కళ్ళు తెరిచిఉన్నప్పుడు తమ తల లోపల కూడా ఈ దర్శనాలను చూడవచ్చు. ఇది ఖచ్చితంగా సాధకులను కలవరపెడుతుంది మరియు అతను లేదా ఆమెకు హెల్యుసినేషన్‌లు ఉన్నాయని వారు భావించేలా చేయవచ్చు. సాధకులు దాని గురించి చింతించనవసరంలేదు. వారు ధ్యానాన్ని కొనసాగించాలి మరియు వారికి వీలైనంత ఎక్కువ కాలము ధ్యానము చేయాలి. గురువుల అనుగ్రహం వారికి మార్గనిర్దేశం చేస్తుంది.

మొదట దర్శనాలు, తెలియని ప్రదేశాలలో జరిగిన సంఘటనల యొక్క యాదృచ్ఛిక దర్శనాలు కావచ్చు. ఇది సాధకుని ఆధ్యాత్మికత యొక్క పరిపక్వతపై ఆధారపడి ఉంటుంది. సాధకకుల ఈ దర్శనాలు వారి కర్మ గాయాలను సుద్ధి చేయడానికి వారికి సహాయపడవచ్చు, వాటిని ఈ భౌతిక ప్రపంచములో దేనినైనా కోరిక మేరకు చూడటానికి కూడా దారితీయవచ్చు. తమ కోరిక మేరకు ఏదైనా, చూడగలిగేలా కావాలి అంటే సాధకులు చాలా సాధన చేసి ఉండాలి. వాస్తవానికి ఈ శక్తులు సాధకులకు వారు తమ అహంకార మనస్సును పూర్తిగా శుద్ధి చేసుకొని, తమ అహంకారమును తొలగించిన తరువాత మరియు మనస్సుని, చిత్తముని నిశ్చలం చేసిన తరువాత మాత్రమే వస్తాయి. ఈ శక్తులు అహంకార అవసరాల కోసం పని చేయకపోవచ్చు. సూక్ష్మ శరీరం స్వచ్ఛంగా మారినప్పుడు, యోగి ఈ దర్శనాలను చూస్తాడు మరియు సంస్కృతంలో దీనిని దివ్య దృష్టి అని పిలుస్తారు. నిజమైన దివ్య దృష్టి ఉన్నవారు ఋషులు, మరియు ఇతరులకు సహాయం చేయడానికి ఈ శక్తులను ఉపయోగించవచ్చు.

# ఐక్యవేదిక విశేషాలు

## ఆటో పైలట్ మోడ్‌లో...

ఐక్యవేదిక తన వారపు సమావేశాలను నిర్వహించి చాలా నెలలు అయ్యింది కదా, ఇప్పుడు మన సంఘానికి ఐక్యవేదిక నుండి ఏదైనా ఉపయోగం ఉందా అని మీరు ఎప్పుడైనా అనుకుంటే, మా కొన్ని కార్యక్రమాలు ఆటో పైలట్ మోడ్‌లో నడుస్తూ సమాజ ప్రయోజనానికి దోహద పడుతున్నాయని గమనించగలరు.

వాటిల్లో లేఖ విషయం మీకు తెలిసిందే. దాదాపు రెండేళ్లుగా నిరాటంకంగా నడుస్తోంది.

డిజిటల్ ప్రపంచంలో, మా వెబ్‌సైట్ మరియు ఫేస్‌బుక్ పేజీలు, ఆ ప్రపంచంలోని వారందరినీ నిత్యం నిమగ్నం చేసి ఉంచుతున్నాయి. మా క్రియాశీల సభ్యుల సంఖ్య ఇప్పుడు దాదాపు 170కి చేరుకుంది, అతిథుల సంఖ్య వందల లో ఉంటుంది.

చివరగా, మా ఆన్‌లైన్ వివాహ వేదిక గణనీయమైన ట్రాఫిక్‌ను కలిగి ఉంది. సభ్యులు తరచూ ప్రొఫైల్‌లను పోస్ట్ చేయడంతో దాదాపు 400 ప్రొఫైల్‌లను ఇప్పుడు మన జాబితాలో ఉన్నాయి

## అంతర్జాలంలో ఐక్యవేదిక

- https://skiv.online
- https://sistakaranam.org
- https://skiv.online/VivahaVedika
- https://www.facebook.com/sistakaranam.community
- https://www.instagram.com/sistakaranamikyavedika/
- https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ బృందం

### ముఖ్య సంపాదకులు



చంద్రబాబు జేవీ
80748 00939

### గౌరవ సంపాదకులు



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

### సహ సంపాదకులు



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



రవి కరకవలస
96522 33372



ఆర్తి పట్నాయక్
83191 11213

### ప్రచురణ కర్త



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

### ఉప ప్రచురణ కర్త



వందన ఆదివిష్ణు
80560 18566

### కరెస్పాండెంట్లు



నరేష్ దళిమంత్రి
96405 67625



నరసింహారావు మంత్రి
87127 15448



దళమంతరావు శిల్ప

## ఇతర ఐక్యవేదిక సభ్యులు, శ్రేయోభిలాషులు


సురేష్ డబ్బీరు


బాల గంగాధర్ మంత్రి


మహేశ్వర్ నాగుమంత్రి


శ్రీనివాస లుంబూరు,


రాజేష్ అంపోలం


భరత్ వికాస్


యజ్ఞ వివేక్


అనంత ప్రసాద్ డొంకాడ


శ్రవణ్ రాయగడ


సందీప్ కొట్టకి


చేతన్ కుమార్


దుర్గా చరణ్


"కవి" మూర్తి


నారాయణరావు మోటూరి


సత్యారావు బలివాడ


గౌరీప్రసాద్ కరకవలస

## శిష్టకరణం లేఖ
శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

## పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.